నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
16.09.2025


## విజ్ఞాన్ స్కూల్‌లో ఘనంగా హిందీ దివస్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 15:**

నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ దేశ జాతీయ భాషగా ఉన్న ప్రాధాన్యం, ప్రతి ఒక్కరూ హిందీ నేర్చుకోవలసిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతపై ప్రసంగాలు, వ్యాసరచనలు, కవితా పఠనాలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఎల్బీనగర్ నీలగిరి వార్త**

ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతోమంది పేదలకు మేలు కలుగుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. .మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని ఆర్.టీ.సీ.సూపర్ వైజర్స్ కాలనీకి చెందిన రవికిరణ్ కిడ్నీల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అతని అపరేషన్ కు కావలసిన రూ 1.7లక్ష డెబ్బై వేల సిఎంఆర్ఎఫ్ ఎల్ ఓసి చెక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ లు పాల్గొన్నారు.



## సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి - భాజపా రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నేడు భారతీయ జనతా పార్టీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సేవా పక్షం (సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 02 తేదీ) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా మన యొక్క వరంగల్ తూర్పు నియోజకవర్గం లో సేవాపక్ష కార్యక్రమాలు అన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను, మహిళా కార్యకర్తలను కోరారు.సేవాపక్ష కార్యక్రమా 17-10- 25 రక్తదాన శిబిరం- జిల్లా అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలి. ఒక్కో రక్తదాన శిబిరంలో కనీసం 75 యూనిట్లు తగ్గకుండా నిర్వహించాలి.

18.09.2025 ఆత్మ నిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీలో స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలి.18.09.2025 స్వచ్ఛభారత్: శక్తికేంద్రం, మండల కేంద్రంలో ముఖ్యమైన స్థానాలో నిర్వహించాలి. స్వచ్ఛభారత్ చేయడానికి ముందు పరిసరాల ఫోటో, స్వచ్ఛభారత్ నిర్వహించిన తర్వాత పరిసరాల ఫోటో, చిన్న వీడియోలు తీయాలి. ఈ కార్యక్రమానికి స్థానిక సెలబ్రిటీలను ఆహ్వానించాలి.21.09.2025 నమో మారథాన్, యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 2-3 కి. మీ నిర్వహించాలి. యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి.25.09.2025(1) ప్రవాస్- బూత్‌అయిలో మొక్కలు నాటడం, దీర్ఘాయాళ్ జీకి నివాళులు అర్పించడం, ప్రసంగం,(2) జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం(3) డాక్యుమెంటరీ ప్రదర్శన, (4) ఖాదీ స్టాల్27.09.2025 దివ్యాంగులకు సన్మానం,



దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ- ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో నిర్వహించాలి. 28.09.2025విశిష్ట (పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, అర్జున అవార్డ్ పొందిన) వ్యక్తులకు సన్మానం- హైదరాబాద్02.10.2025 మహాత్మా గాంధీజీకి నివాళులు లాల బహదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలువీరితోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, జిల్లా నాయకులు సిద్ధం నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్,కార్యక్రమ కన్వీనర్ కర్నే రవీందర్, కొంతం సంగీత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎల్లబోయిన చంద్రమోహన్, డివిజన్ అధ్యక్షులు అంకాల జనార్ధన్, కర్నే వాసుదేవ్,మాజీ డివిజన్ అధ్యక్షులు శ్రీ రామోజీ మోహనా చారి,గోల రాజ్ కుమార్ తదితర స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మునగనూరుశ్రీ గోవిందక్షేత్రంలో వైభవంగాశ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

### శ్రీ త్రిదండిశ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామిప్రత్యక్షపర్యవేక్షణలో

**నీలగిరివార్తరంగారెడ్డిజిల్లాప్రతినిధి**



ఈరోజు ఉదయం మునగనూరు శ్రీ గోవిందక్షేత్రంలోవైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఉదయం శ్రీ కృష్ణునికి 25 కలశముల తో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమై అత్యంత వైభవోపేతంగా జరిగాయి. శ్రీకృష్ణదాసులైన పరమహంస పరివ్రాజకులు ,అపర రామానుజులు ఐన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మన అదృష్ట భాగ్యవశం చేత మన మునగనూరు రామానుజ నగర్ లోని శ్రీ గోవింద క్షేత్రంలో సాయంత్రం శ్రీకృష్ణునికి అష్టోత్తర శతనామపూజ మరియు చప్పన్ భోగ్ అనగా 56రకముల ప్రసాదములనివేదనలు సంకీర్తనలు మరియు ఉట్టి ఉత్సవాలు శ్రీకృష్ణ దాసులు, గోవిందదాసులు అయిన స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగాయి. భక్తులుశ్రీకృష్ణ జయంతి ఉత్సవాలలో పాల్గొని శ్రీకృష్ణుని మరియు ఆచార్యుల పరిపూర్ణమైన అనుగ్రహంపొందారు.ఈ కార్యక్రమం లో ఆనేకమంది భక్తులు పాల్గొని కనులారా దర్శించి తరించారు.



## సంఘ బలోపేతానికి సంఘసభ్యులు సమిష్టి కృషి సల్పాలి

### రాష్ట్ర బ్రాహ్మణ సమైక్య సంఘ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు.

### ఘనంగారాష్ట్ర ప్రచారకార్యదర్శి జయరాం జన్మదినవేడుకలు

**నీలగిరివార్తరంగారెడ్డిజిల్లాప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సమాఖ్య ప్రచార కార్యదర్శి గూడ జయరాం జన్మదినాన్ని రాష్ట్ర కార్యవర్గం వారికి ఘనంగా సత్కారం చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి సంఘ సభ్యులందరూ సమిష్టి కృషిసల్పిమంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలనిసంఘసభ్యులను కోరారు.

ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనర్సింహరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యామ్ సుందర్ రావు, రాష్ట్ర కోశాధికారి ఊరెప్రసాదరావు రాష్ట్రనాయకులు దేవులపల్లి అశోక్ కుమార్, తదితరులు గూడజయరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి కేకు కట్ చేశారు.తనకు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య సభ్యులు చేసిన సత్కారానికి ధన్యవాదాలు గూడ జయరాం తెలిపారు.



## ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపు జాప్యంతో కాలేజీల బంధు పిలుపు

### 13 లక్షల మంది విద్యార్థుల్లోవారి తల్లితండ్రుల్లో ఆందోళన

### ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్

### పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వం స్పందికపోవడం బకాయిలు చెల్లించక పోవడంతో కళాశాల యాజమాన్యాలు మూకుమ్మడిగా కళాశాలను మూసివేయడంతో విద్యార్థులు రోడ్డున పడనున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్త పరిచారు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు రూ. 8 వేల కోట్లు చెల్లింపులో తీవ్ర జాప్యం మూలంగా కళాశాల యాజమాన్యాలతో జరుపనున్న చర్చల్లో వారి డిమాండ్స్ ను వెంటనే అంగీకరించి వారికి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్స్ బకాయిలను చెల్లించి యధా విధిగా కళాశాలలు నడిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు నేటి నుండి ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ ఫార్మసీ లా మేనేజ్మెంట్ సహా అన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు కాలేజీల మూతకు సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ 'డే'ను బ్లాక్ డే గా నిర్వహించనున్నట్లు, నెల 21,22,23 న విద్యార్థులతో నగరంలో భారీ ధర్నా ను నిర్వహిస్తామని కొన్ని కళాశాలల్లో జరుగనున్న పరీక్షలను వాయిదా వేస్తున్నట్లుగా బంద్ నేపథ్యంలో అన్ని కాలేజీలకు తాళాలు వేస్తామని యాజమాన్యాలు పత్రికల ద్వారా ప్రకటించడంతో విద్యార్థులువారి తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్న దృష్ట్యా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల సమస్య జటిలం కాకుండా నేడు మళ్ళీ కళాశాల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం జరుపనున్న చర్చలు విజయవంతం కావాలని కోరుతూ మునుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్లక్షం చేయవద్దని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## కామారెడ్డి జిల్లా లో జాబు మేళ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగములో ఉద్యోగములు కలిపించేందుకు ఈ నెల 17.09.2025 ఉదయం 10:30 గంటల నుండి మద్యాహము 2 గంటల వరకు కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు లో గల రూమ్ నెంబర్ 121 లోని జిల్లా ఉపాది కల్పనాది కార్యాలయం కామారెడ్డి నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది , అని జిల్లా ఉపాది కల్పనదికారి ఎం. రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని ప్రముఖ కంపనీ హెటిరో కంపెనీ హైదరాబాద్ ఇట్టి కంపనీలో జూనియర్ ఆఫీసర్, జూనియర్ కెమిస్ట్/ ట్రైనింగ్, జూనియర్ ఇంజనీర్/ ట్రైనీ ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును.

అబ్యర్థుల వయసు 18 నుండి 25 వరకు గల నిరుద్యోగ యువతీ/యువకులు అర్హులు. ఈ జాబ్ ఇంటర్వ్యూ కు హాజరు అయ్యేవారు, బయో డేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆదార్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9059888389, %ఌ%, 7671974009. ఫోన్ నెంబర్ సంప్రదించగలరు .

## ఉద్యాన పంటల పై రైతులకు అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం రావురు పాడు గ్రామ రైతు సేవా కేంద్రం నందు వివిధ రకాల ఉద్యాన పంటల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యానవన పంటల గురించి శిక్షణ నిమిత్తం శాస్త్రవేత్త: రవీంద్ర కుమార్ కొవ్వూరు ఉద్యాన అధికారి: డి . సుధీర్ కుమార్ హాజరయ్యారు.తాళ్లపూడి మండలంలోని రావురుపాడు గ్రామంలో సోమవారం రైతు సేవ కేంద్రంలో రైతులతో వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా అరటి పంటలలో ఎరువుల యాజమాన్యం మరియు చీడపీడల మరియు తెగుళ్ల గురించి మరియుఅరటి మొక్క నాటినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది అదేవిధంగా అరటి అధికముగా ఆశిస్తున్న బ్యాక్టీరియా దుంపకుల్లు తెగులు దాని నివారణా పద్ధతులు తెలియచేశారు దుంప మొక్క ఐతే45 రోజుల నుంచి 6 నెలల వరకు సిఫారసు చేయబడినటువంటి స్థూల పోషకాలు అనేవి యధావిధిగా కచ్చితంగా వాడాలి అని సూక్ష్మ పోషకాలు తగిన మోతాదులో వాడటం వలన తరువాత వచ్చేటటువంటి గెల నిర్ధారించేది ఈ దశ లోనే కాబట్టి ఈ దశ లో కచ్చితంగా స్థూల పోషకాలు తగిన మోతాదులో తప్పని సరిగా వాడాలి అని టిష్యూ కల్చర్ మొక్కలు ఐతే మాత్రం ప్రతి 15 రోజులకు స్థూల పోషకాలు అనేవి వాడుకోవడం వల్ల మనం అరటి లో మంచి దిగుబడి ఆదాయం సంపాదించుకోవడానికి ఉంటుంది అని పువ్వు విచ్చుకొని ఆఖరి హస్తం వచ్చిన తర్వాతకి




కచ్చితంగా ఏదైనా ఒక రసం పీల్చు పురుగుమందు వాడినట్లు ఐతే గెల అనేది బాగుండి ఎ రసం పీల్చు పురుగులు ఆశించకుండా మంచి దిగుబడి రావడానికి అవకాశం ఉంటుంది ,కంద,కూరగాయ పంటలలో తెగుళ్ల నివారణకు మరియు చీడపీడల నివారణకు తగు జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీ వీరా హరిబాబు , మండల కన్వీనర్ సిద్ధ దుర్గా ప్రసాద్ ,నవభారత్ ఆయిల్ ఫామ్ స్టాఫ్ ఉద్యాన వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# బరితెగించిన మద్యం వ్యాపారులు!?

## ప్రతి గ్రామాంలోను ఏరులై పారుతున్న మద్యం !?

## చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు!!

**విమాడుగుల/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**






వి,మాడుగుల,నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు బరితెగింపుకు పూను కుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి ,కె భవానీ పేర్కొన్నారు ,సోమవారం మాడుగుల ఎక్సైజ్ కార్యాలయం వద్ద దర్నా చేపట్టి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి గ్రామాలోను విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తు పేదలు కష్టాన్ని దోసు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు,ప్రభుత్వ కేటాయించిన లైసెన్స్ షాపులకు,అనుబంధంగా గ్రామాల్లో మద్యం దుకాల యజమానులు చిన్న చిన్న గ్రామాల్లోను కిల్లికోట్టులోను పాన్ షాపులు దాబాల్లోను టి కోట్టుల్లో సైతం విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గ మన్నారు. చిన్న పిల్లలు మహిళలు నిత్యం తిరుతున్న రోడ్లు పక్కన బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టాన్ని విస్మరించడమేనని తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల ప్రభుత్వం కేటాయించిన యం ఆర్పి ధరల కంటే బెల్ట్ షాపులో ఒక బాటిల్ దగ్గర అదనంగా 40 నుండి 50 రూపాయలు అదనంగా వసూళ్ల చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో మద్యం విక్రయించడానికి అనధికారిక వేలం పాటలు లక్షల్లో నిర్వహించి బెల్టు షాపులు యజమానులు సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు అక్రమ అమ్మకాలు జరగడంతో సామాన్యులు నిరుపేదలు కూలీలు జేబులు ఖాళీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు .గ్రామాల్లో దర్జాగా మద్యం విక్రయాలు నిర్వహించడం వల్ల మద్యం పట్ల ఎక్కువ శాతం యువత మద్యానికి బానిసలు అవుతున్నారని తెలిపారు నిభందనులు ప్రకారం గ్రామానికి కనీసం 200 మీటర్లు దూరంలో మద్యం షాపులు పెట్టాలని కాని ఇది ఎక్కడ అమలు కావడం లెదన్నారు బడి గుడి ఆర్ టి సి కాంప్లెక్స్ వంటి ప్రదేశాల్లో పెట్ట రాదని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం షాపులు నిర్వహించినప్పుడు కనీసం కీలోమీటారు దూరంలో షాపులు నిర్వాహన జరిగేదని ప్రస్తుతం నిబంధనలకు పాతర వేసారని,తెలిపారు గ్రామాల్లో అయితే,తెల్లవారుజాము నుంచే మద్యం బెల్ట్ షాపులు తెరిసి ఉంచుతున్నారని తెలిపారు, బెల్ట్ షాపులు వద్ద పదుల సంఖ్యలో మందు బాబులు బార్లు తీరుతున్నారని అన్నారు.ఎంతో మంది పేద కుటుంబాలు వీటి ప్రభావంతో రోడ్డున పడుతున్నారని తెలిపారు మరి కొన్ని గ్రామాల్లో మద్యం వ్యాపారం వలన మహిళలు మైనర్ బాలికలపై హత్యచారాలు పెరిగి పోతున్నాయని దీన్ని నివారించ వలసిన అధికారులు చర్యలు తీసుకొకుండా నిమ్మకు నీరుత్తెనట్లు వ్యహరిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా అక్రమ బెల్టు షాపులపై చర్యలు తీవాలని లైసెన్సులు లేని దాబాల్లో మద్యం అమ్మకాలుపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు లేదంటే దశలవారీగా పెద్ద ఎత్తున అందోన చేస్తామని స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో సిపిఎం దేవరాపల్లి మండల కార్యదర్శి బిటి దోర వంతలకేశవరావు దాసు పాంగిమత్సరాజు సాంతి,పాంగి విజయ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా " జాతీయ హిందీ దినోత్సవం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగమ%శీ% ఆధ్వర్యంలో సోమవారం "జాతీయ హిందీ సమారోహ" దినోత్సవాన్ని ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించారు. కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ సూర్యవతి మాట్లాడుతూ హిందీ జాతీయ భాషగా గుర్తించబడిందని,గాంధీ కారు చెప్పిన మాటను ఇక్కడ ఉటంకిస్తూ" జాతీయ భాష లేని దేశం మూగబోయినటువంటిదని"తెలియజేశారన్నారు. విద్యార్థులుగా ప్రతి ఒక్కరు భాషాభిమానంతో హిందీ అభ్యసించినట్టయితే ప్రపంచంలో ఎక్కడైనా బ్రతుకువచ్చని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హిందీ నీ జాతీయ భాషగా 1949లో రాజ్యాంగం ప్రకారం ప్రకటించారని, విద్యార్థులుగా తెలుగుతోపాటు హిందీ నేర్చుకోవడం వల్ల భాషా నైపుణ్యం .అలవడుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా హిందీ భాషలో పద్య పఠనము, వక్తృత్వ , వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు లికిత ,కావ్య, యమున, గాయత్రీ మొదలు విద్యార్థులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ,ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ జ్యోతి, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్నభారతి ,బి పిచ్చమ్మ, డి.మాల్యాద్రి, డాక్టర్ రాధాకృష్ణ, వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ , డాక్టర్ సంధ్య,,డాక్టర్ కృష్ణారావు,వెంకటేష్, డాక్టర్ వాసు రాజు, సరస్వతి,రామలక్ష్మి,కోమల,కామర్స్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్ గణేష్ అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతిభా విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రవచనం వి సి ఐ ఆధ్వర్యంలో 120 మందికి ప్రధానం

**అనకాపల్లి/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యంలో నిరుపేదల ప్రతిభావంతుడైన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రోత్సాహకాలు అందించనున్నట్టు అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ సోమవారం తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ డిగ్రీ పీజీ ఇంకా ఉన్నత చదువులు చదువుతూ గత ఏడాది అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఒక్కొక్కరికి 10000 చొప్పున ఎంపిక చేసిన 120 మందికి 12 లక్షల రూపాయలు విద్యా ప్రోత్సాహకాలు అందించాలని బీసీఐ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈనెల 17న సికింద్రాబాద్ వీసీఐ కార్యాలయంలో ఈ ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

# నడ్డా ఆధ్వర్యంలో విశాఖలో ఫార్మా రంగ స్టేక్‌హోల్డర్స్ సమావేశం

## - ఫార్మా, మెడికల్ డివైసెస్ అభివృద్ధిపై

## డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విన్నపం

**మార్కాపురం సెప్టెంబర్ 15 నీలగిరి వార్త : ప్రతినిధి**

మార్కాపురం ఫార్మా రంగ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై హొటల్ దేవి గ్రాండ్ ఇన్ లో జరిగిన స్టేక్‌హోల్డర్స్ సమావేశానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూడా పాల్గొని మంత్రికి పలు అంశాలపై విన్నవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఫార్మా రంగంలో జాతీయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని కోరారు.పరిశ్రమల విస్తరణతోపాటు మెడికల్ డివైసెస్ తయారీని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మెడికల్ డివైసెస్ మార్కెట్ సుమారు 12 బిలియన్ డాలర్ల విలువ కలిగి ఉండగా, 2030 నాటికి అది 50 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని అంచనా వేయబడిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, అనకాపల్లి, కాకినాడ ప్రాంతాలు మెడికల్ డివైసెస్ తయారీకి అనువైన క్లస్టర్లుగా అభివృద్ధి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.దీని వలన వేలాది కొత్త ఉద్యోగాలు రావడంతో పాటు దేశీయ ఉత్పత్తి పెరుగుదల మరోవైపు ఎగుమతుల వృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

ఫార్మా వ్యర్థాలను శుద్ధి చేసే కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ (%జజుఖాం%) బలోపేతం చేసి, పర్యావరణ అనుకూల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆరోగ్యరంగం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను చేరుకుంటోందని అన్నారు.ఔషధాల తయారీలో భారత్ ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా నిలిచిందని, ఇప్పుడు అదే స్థాయి విజయాన్ని మెడికల్ డివైసెస్ రంగంలో సాధించాల్సిన సమయం వచ్చిందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ , రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సిఎం. రమేష్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ లో ప్రతిభ సాధించిన క్రీడాకారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం హైస్కూల్ మైదానంలో తైక్వాండో విద్యార్థుల కు కలర్ బెల్ట్ పోటి లుచోడవరం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ తైక్వాండో కలర్ బెల్ట్ పోటిలో చోడవరం కు చెందిన క్రీడాకారులు చుక్కల లాస్య , యమ్ రవి చంద్ర ,వి ఇసిత శారద లు రెడ్ బ్లాక్ బెల్ట్, యన్ రిషితాంజాలి,బి పర్నిక అరోహి,యస్ జానవి, యస్ ప్రియాంజన్ సాయి,డి సాత్విక్ లు రెడ్ బెల్ట్, యన్ కేశవర్ధన్,జన లోచన, యమ్ సరణ్య,ఎ విక్రమ్,షేక్ సభీన ఆజ్మీ, యస్ భీష్మ,యస్ ప్రణిత్,బి చేతన్ లు గ్రీన్ మరియు గ్రీన్ వన్ బెల్ట్,షేక్ బషిత్,కోన మేఘన,యమ్ చరన్ తేజ,జి సౌజన్య,యల్ అనీల్ కుమార్, యమ్ ప్రణీత్ లు యెల్లో బెల్ట్, యన్ తేజ అశ్విని,బి యోద ఆదిత్య,జి పూజిత, కె అముల్య లు బ్లూ బెల్ట్ లు సాధించారు. బెల్ట్ లు సాధించిన క్రీడాకారులను , కోచ్ లు జాన్, సీనియర్ క్రీడాకారులు జి వి శసి వర్ధన్,లాస్య,రవి చంద్ర లనుతైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్,ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన్ ప్రసాద్, అభినందనలు తెలియజేశారని, ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# కిల్కారి ప్రోగ్రాం అములు పై పరిశీలించిన డీల్లి బృందం

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

మాత శిశు మరణాలు తగ్గించటానికి కేంద్ర ప్రభుత్వం కిల్కారి కాల్ ప్రవేశ పెట్టిన నేపథ్యంలో గ్రామ స్థాయిలో అందిస్తున్న కిల్కారి సేవలపై పరిశీలన కొరకు కేంద్ర కిల్కారి అరమ్మాన్ పర్యవేక్షణ మరియు మూల్యంకనం టీమ్ ఢిల్లీ బృందం సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా లో ముందుగా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పాడేరు చేరుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు తో కలిసి వివరించి తదనంతరం జిల్లా లో పలు సబ్ - సెంటర్స్ పరిదిలో వెల్లి ఆశ కార్యకర్త ల ద్వారా కిల్కరి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. జిల్లా టీమ్ క్షేత్ర స్థాయిలో వచ్చి ఏ విధంగా కిల్కారి ప్రోగ్రాం ని మెరుగుపరచడానికి ఏఏ కార్యక్రమాలు చేస్తున్నారని అడిగి తెలుసుకోన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామ స్థాయిలో కిల్కారి ప్రోగ్రాం ద్వార అందిస్తున్న మాతా శిశు సేవలపై కేంద్ర టీమ్ వారికి వివరంగా తెలియజేయడం జరిగిందనీ. కిల్కారి కాల్స్ ద్వార గర్భిణీ స్త్రీ నాలుగో నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు కిల్కారి కాల్స్ రావడం, ఏ వారంలో ఎలాంటి జాగ్రత్తులు తీసుకోవాలో అవన్ని వాయిస్ కాల్స్ ద్వారా అందిస్తారని, 911600103660 అనే నెంబర్ నుంచి కిల్కారి కాల్ వస్తుందని, గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్ లో ఈ నెంబర్ సేవ్ చేసుకుంటే వచ్చినపుడు ఎత్తి వినగలుగుతారని, అర్థం కాకపోతే మరల తిరిగి వినాలి అంటే 14423 నెంబర్ కి ఫోన్ చేసి వినవచ్చునని అన్నారు.

అనంతరం పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మినుములూరు, కిండంగి గుతులపుట్టు, దేవరాపల్లి గ్రామాలలో సందర్శించి గర్భిణీలను, బాలింతలను కలసి కిల్కారి కాల్స్ ద్వార ఏ విధంగా ఉపయోగ పడుతున్నాయని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కిల్కారి టీమ్ సభ్యులు అమిత్, భుషన్ , పి.ఓ రాజు అల్లూరి జిల్లా డి.పి.హెచ్.యన్.ఓ జి. భూలోకమ్మ పాల్గొన్నారు.



# డుంబ్రిగూడలో దొంగల బీభత్సంతో భయబ్రాంతుల్లో మండల ప్రజలు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**



డుంబ్రిగూడ మండల కేంద్రంలో దొంగల బీభత్సంతో మండల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇటీవల కాలంలో మండల కేంద్రంలోని నివాస గృహాల నుండి కిరాణా దుకాణలతో పాటు,ద్విచక్ర వాహనాలు, గ్యాస్ బండలు, సైకిళ్లు చొరబడి దొంగలు దొరికింది దొరికినట్టుగా దోచుకుపోతున్నారు. దీంతో మండల కేంద్రంలో గల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. డుంబ్రిగూడ గ్రామానికి చెందిన శెట్టి .మల్లేశ్వరరావు అనే గిరిజన యువకుడి కిరాణా దుకాణంలో దొంగలు చొరబడి దొరికింది దొరికినట్టుగా దోచుకుపోతున్నారని బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు అరకు సంత బయలు గ్రామాల్లో కూడా దొంగల బీభత్సం కొనసాగుతుందని అరకు గ్రామ వ్యాపారస్తులు తెలుపుతున్నారు. దీని అరికట్టాల్సిన పోలీసు అధికారులు నిర్లక్ష్యమో,లేక అన్నింటికీ బరితెగించి దొంగల తెగింపు నో తెలియడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేసి చోరులకు తలబడుతున్న వ్యక్తులపై నిఘా వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# రసాభాసగా మారిన మండల సర్వ సభ్య సమావేశం

## సమావేశాన్ని బహిష్కరించిన ఎంపిటిసిలు, సర్పంచ్ లు

## 15 వ ఆర్థిక సంఘ నిధులు చెల్లింపులు పై వివాదం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఎంపీపీ పోసిరాజు అధ్యక్షతన సోమవారం మండల సర్వ సభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిటి వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ హాజరయ్యారు. సమావేశంలో లేవనెత్తిన మొదటి అంశం 15 వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచులు కానీ ఎంపీపీ కానీ ఖర్చు పెట్టేందుకు వీలు లేదంటూ సెక్రటరీ లు ఎంపీడీఓ అభ్యంతరం చెప్పతాన్ని వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే ముప్పిడి కి సర్పంచులు ఎంపిటిసిలు ఓ వినతి పత్రం అందించారు. దీనిపై ఎమ్మెల్యే వివరనిస్తుండగా, జరిగిన వివాదం కాస్త పెద్దది కాగా, ఎంపిటిసిలు సరపంచులు ఈ సభలో మాకు విలువలెనప్పుడు ఎందుకు ఉండాలి అంటూ సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు. ఎంపీడీఓ నచ్చ చెప్పినప్పటికీ సభ్యులు వినకపోవటం తో చేసేది లేక సమావేశం నుండి శాసనసభ్యులు కూడా వెళ్లిపోయారు. సభ్యులు మాత్రం సమావేశం లో అధికారులకు ఎమ్మెల్యేకు సమస్యలు చెప్పుకు నే హక్కు తమకు ఉందని, టీడీపీ కి చెందిన సభ్యులు కానీ వారు తమపై దురుసుగా ప్రవర్తించడం కూడా తీవ్రంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులు స్మశాన వాటిక కోసం దరఖాస్తు సమర్పించారు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

ఇటీవల మేడ్చల్ కలెక్టర్ ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులకు విద్య మరియు వైద్య సౌకర్యాల కోసం పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.అయితే, పుట్టిన ప్రతి మనిషికి చావు తప్పకుండా ఉంటుంది. కానీ, అహ్మద్‌గూడాలోని లబ్ధిదారులకు స్మశాన వాటిక లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతకు ముందు కిరాయి ఇళ్లలో ఉన్నప్పటికీ, ఆ ప్రాంతంలో మరణించిన వ్యక్తులను సమాధి చేయడానికి అవకాశం ఉండేది. కానీ, ఇప్పుడు స్వంత ఇళ్లు కలిగినా, స్మశాన స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పెరిగాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు, నేడు మేడ్చల్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో లబ్ధిదారులు స్మశాన వాటిక కోసం దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య సభ్యులు: కైరంకొండ నర్సింగ్ రావ్ (19 బ్లాక్), పెంటయ్యా (20 బ్లాక్), రవి (17 బ్లాక్), సాబీర్ (21 బ్లాక్), షేకర్ (4 బ్లాక్), జాన్సీ ప్రియ (18 బ్లాక్), అనురాధ (16 బ్లాక్) తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు లేని కుటుంబాలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని విజ్ఞప్తి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

మేము తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఎంతో ఆశలతో మా జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశించాము. ప్రతి నిరుపేద కుటుంబాలకి సొంత ఇల్లు నిర్మిస్తారని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారని ఆశించాము.. చాలాసార్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి దరఖాస్తులు పెట్టుకున్నాము.అయినా మాకు ఇప్పటి వరకు ఎటువంటి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం నుంచి రాలేదు.

మేము నిరుపేద కుటుంటికులం, కావాలంటే మీరు విచారణ కూడా చేయవచ్చు. కావున దయచేసి మా యొక్క కుటుంబాలని తమరు మానవత దృక్పథంతో ఆలోచించి.. వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని తమరిని కోరుతున్నాము.



# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణికి 103 ఫిర్యాదులు ... ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు.

అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 15):**

హయత్ నగర్ డివిజన్ లోని సిద్ధి వినాయక కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అదే విధంగా వీలైనంత త్వరగా సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఈ హేము నాయక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నాగేశ్వరరావు, రాజశేఖర్, రాంబాబు, వీరేష్, చారి, అమిత్, యాదిరెడ్డి, రమణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .



# మానవ సమాజానికి ఆడదే ఆధారం

**నీలగిరి వార్త సెప్టెంబర్ 15 వనపర్తి జిల్లా ప్రతినిధి.పెద్ది గారి రంజిత్ కుమార్**

భార్య లేని మగాడి జీవితం.. నరకమే ఆమెలేని అతడు వట్టి మోడు ఇది వాస్తవం.. భార్య విహీనులైన చాలా మంది భర్త లు చరమాంకంలో పలు బాధలు పడినవారు చాలా మంది ఉన్నారు.వారికి రోజులు గడవడం కష్టం అవుతూంది.భర్త దూరమైనా భార్య తట్టుకుని జీవించగలదు... కానీ పురుషులు భార్య లేకుంటే కుటుంబసభ్యులతో కలిసిపోలేరు.అలాగని ఒంటరిగా బ్రతకలేరు.



2012 లో రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం చేశారు.అందులో ఒక ఆసక్తికరమైన అంశం వెల్లడైంది.సాధారణంగా భార్యాభర్తల్లో పురుషులు వయసులో పెద్దవారై ఉంటారు,ప్రస్తుత సామాజిక పరిస్థితులలో పురుషుడి కంటే స్త్రీ ఆయుర్దాయం 10 సం,,కాబట్టి,వారు తమ కన్నా ముందే మరణిస్తారనే అంశాన్ని జీర్ణించుకోవడానికి మహిళలు సిద్ధమై ఉంటారట.తన కన్నా చిన్నదైన భార్య చనిపోతుందనే సన్నద్ధత పురుషుల్లో ఉండదట. భార్య చనిపోతే భర్త కుంగుబాటుకు గురవడానికి ఇది కూడా ఒక ప్రధాన కారణమని వారు విశ్లేషించారు. భార్యతో విభేదించి విడిపోయిన భర్తల పరిస్తితి మరింత కష్టతరంగా ఉండి మానసికంగా కృంగి కృశించి పోతారు, మహిళల విషయం లో అలా ఉండదు అని వెల్లడించింది. భార్య మీద జోకులేస్తారు.కోపమొస్తే అరుస్తారు,అలుగుతారు,తిడతారు. కొందరు ప్రబుద్ధులైతే పురుషాహంకారంతో కొడతారు కూడా ! ఆమె శాశ్వతంగా దూరమైతే మాత్రం తట్టుకొని బతికేంత మానసిక బలం పురుషులకు ఉండదు ఆమె లేని మగాడి జీవితం..మోడువారిన చెట్టుతో సమానం !!అడగకుండానే అన్నీ అమర్చిపెట్టినన్నాళ్లూ ఆమె విలువ తెలుసుకోలేని మగానుభావులు..ఆమె వెళ్లిపోయిననాడు,మనసులో మాటను చెప్పుకొనే తోడు లేక.. చూడటానికి బాగానే కనిపించినా అందరితో కలవలేక..మనసులోనే కుమిలిపోయి శారీరకంగా క్షీణించిపోతారు

**భార్య భర్త గురించి వేడుకునేది**

నేను ముందు పోతే పసుపు, కుంకాలు మిగిలిపోతాయేమో గానీ ఆ జీవుడు ఎంత అవస్థపడతాడో నాకు తెలుసు.పైనున్న భగవంతుడికి తెలుసు.ఒరే..పచ్చటి చెట్టుకింద కూర్చుని చెబుతున్నా.దేవుడా ఈ మనిషిని తీసుకెళ్లు.ఆ తర్వాత నా సంగతి చూడు అని రోజూ దణ్ణం పెట్టుకునేదాన్ని.మొగుడి చావు కోరుకునే వెర్రిముండలుంటారా అని అనుకోకు...వుంటారు.నాకు మీ మావయ్యంటే చచ్చేంత ఇష్టంరా. ఆయన మాట చెల్లకపోయినా కోరిక తీరకపోయినా నా ప్రాణం కొట్టుకుపోయేది.చీకటంటే భయం. ఉరిమితే భయం.మెరుపంటే భయం. నే వెన్నంటి ఉండకపోతే ధైర్యం ఎవరిస్తారు ? అర్ధరాత్రిపూట ఆకలేస్తోందని లేచి కూర్చుంటే ఆవిరికుడుములూ కందట్లూ పొంగరాలూ ఎవరు చేసి పెడతారు ?"...ప్రముఖ రచయిత శ్రీరమణ రాసిన 'మిథునం'లో భర్త మరణం గురించి బుచ్చిలక్ష్మి పాత్ర ఆవేదన ఇది !నటుడు రంగనాథ్ గుర్తున్నారా ? భార్యతో అపూర్వమైన అనుబంధం ఆయనది.మేడ మీద నుంచి పడటంతో నడుం విరిగి ఆవిడ మంచాన పడితే..పద్నాలుగేళ్లపాటు ఆమెకు సేవలు చేశారాయన ! తాను ఎంతగానో ప్రేమించిన భార్య శాశ్వతంగా దూరమవడాన్ని తట్టుకోలేక కుంగుబాటుకు గురై 2015లో ఉరి వేసుకుని చనిపోయారు. ప్రముఖ చిత్రకారుడు,దర్శకుడు బాపు సైతం..భార్య భాగ్యవతి మరణాన్ని తట్టుకోలేక ఆ ఎ ౦ ౧



వెళ్లిపోయిన ఏడాదిన్నరలోపే తుదిశ్వాస విడిచారు.

సాధారణంగా భార్య అంటే చాలా మందికి చులకన భావం ఉంటుంది. భార్య తన మీద ఆధారపడి ఉందని.. తాను తప్ప ఆమెకు దిక్కులేదని చాలామంది పురుషులు అనుకుంటారు.కానీ వాస్తవంలో అందుకు విరుద్ధంగా జరుగుతుంది. చాలామంది పురుషులు తమకు తెలియకుండానే భార్యపై మానసికంగా ఆధారపడిపోతారు. భార్యను కోల్పోయినప్పుడు ఆ లోటు వారికి బాగా తెలుస్తుంది. వారి జీవితం గందరగోళంలో పడిపోతుంది. భాగస్వామి దూరమైనప్పుడు మహిళలు స్పందించే తీరు భిన్నంగా ఉంటుంది. భర్తకు దూరమైన తరువాత మహిళలు కుటుంబ సభ్యులతో కలిసిపోవడం, కొన్ని బరువు బాధ్యతలు తీసుకుంటారు.స్త్రీ చిన్నప్పటి నుంచి స్వతంత్రంగా బతుకుతుంది.తండ్రికి బాగోలేకపోయినా,భర్తకు జ్వరం వచ్చినా,పిల్లలకు జలుబు చేసినా తనే సేవ చేస్తుంది.అదే తనకు ఏదైనా అయితే ఎవరి కోసం ఎదురుచూడదు.తనకు తానే మందులు వేసుకుంటుంది.ఓపిక లేకపోయినా లేచి పనులు చేసుకోవడానికి యత్నిస్తుంది. ఆ మనోబలమే...భర్త లేకపోయినా ధైర్యంగా బతకడానికి ఉపయోగపడుతుంది.అదే భర్త తన పనులు తను చేసుకోలేక,ఆరోగ్యం బాగొకపోతే సమయానికి మందులు వేసుకొలేక,వేసుకున్నా అవి పనిచేయక చనిపోతారు.

**భావోద్వేగ బలం ఆమెదే**

పురుషుడు శారీరకంగా బలంగా ఉంటే,స్త్రీ భావోద్వేగాలపరంగా బలంగా ఉంటుంది.సామాజిక బాధ్యతలు భర్త తీసుకుంటే,భార్య కుటుంబ బాధ్యత మోస్తుంది.ఒక విధంగా చెప్పాలంటే..ఇంట్లో ఆమే రిమోట్ కంట్రోల్.ఎక్కడ ఏది నొక్కాలో ఆమెకే తెలుసు.ఎంతటి భావోద్వేగాన్నయినా భరిస్తుంది. పిల్లలే సర్వస్వంగా బతుకుతుంది. అందుకే భర్త తనువు చాలించినా పిల్లల కోసం తను కష్టపడుతుంది.. ?అందుకే ఆడదే మగాడికి సర్వస్వం. ఏది ఉన్న ఎంతో కొంత సమాజానికి మనకు తోచినంత మనం ఉపయోగపడితే బాగుంటుంది అని నా ఉద్దేశ్యం.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఈఓ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి




2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో 2002 ఓటరు జాబితా ను 2025 ఓటరు జాబితా తో సరి చూసుకొని త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ ను పూర్తి చేయాలనీ ఈ ఆర్వో లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రేని కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండ్ నెమత్ హాలీ తదితరులు పాల్గొన్నారు.

# దార్ల.శ్రీనివాసాచారిని వరించిన విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం

## శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబర్ 15 ):**

సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ దార్ల. శ్రీనివాసాచారిని విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం వరించింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో జన్మించిన ఆయన రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కు వచ్చి ఇక్కడే స్థిర పడ్డారు. రెండు దశాబ్దాల కాలంగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సమాజంలో నెలకొన్న సమస్యలపై పలు వార్తా కథనాలు రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ప్రస్తుతం ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,సంయుక్త ఆధ్వర్యంలో పోలోజు రాజ్ కుమార్ నిర్వహణలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేంద్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం -2025 పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ ఆచార్య, చింతగట్టు దేవస్థాన పీఠాధిపతులు వీరధర్మరాజు స్వామి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమా చార్యులు, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కౌలే జగన్నాథం, పొడి శెట్టి విష్ణువర్ధన్ ఆచార్యులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నిర్వాహకుల చేతుల మీదుగా దార్ల. శ్రీనివాసాచారి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారంతో పాటుగా మెమొంటో,ప్రశంసా పత్రం, మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దార్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ సృష్టికర్త






విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.దీంతో తనపై బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.సరైన ప్రోత్సాహం కరువై వెలుగులోకి రాకుండా కనుమరుగవుతున్న కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.సమాజంలో చోటు చేసుకుంటున్నా అవినీతి అక్రమాలను తన కలం ద్వారా వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అయోధ్య రామాలయంలో బాల రామునికి పాదుకలు రూపొందించిన హైదరాబాద్ బోయిన్ పల్లికి చెందిన జాతీయ శిల్పి పిట్టంపల్లి రామలింగ చార్యులు, చిలుమోజు చంద్రకళ, దార్ల ఉమా, దార్ల హర్షవర్ధన్ చారి, దార్ల అక్షిత తదితరులు పాల్గొన్నారు.

# 6000పెన్షన్ వెంటనే అమలు చేయాలీ

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 15**

మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు. వితంతువులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ తశీల్దర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు
ఈ కార్యక్రమని ఉద్దేశివి ఎస్ పి ఎస్ జిల్లా నాయకులు పాల్వాయి సుధాకర్ పుట్టల నాగేష్ లు మాట్లాడుతు, గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో వికలాంగులకు 6000/- వృద్ధులకు వితంతువులకు 4000/- రూపాయలు ఇస్తామని ఇపటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు, లేని పక్షంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం తసిల్దార్ హేమలత కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్టల సందీప్, విహెచ్ పీస్ నాయకులు వెంకన్న, దానోజు వైకుంఠ చారి, సుజాత, వెంకటమ్మ, మండల నాయకులు మొండి కత్తి వీరస్వామి , అవి రెండ్ల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు



# రిజర్వేషన్ల అమలు తీరుపై విస్తృత చర్చలు జరగాలి

లంబాడి జాతీయ క్రిమిలేయర్ అమలు చేయాలి

అప్పుడే అర్హులైన పేదలకు రిజర్వేషన్ ఫలాలు

బహుజన రాజ్యం పార్టీ పూలే అంబేద్కర్ అధ్యక్షుడు లాలూ నాయక్ రమావత్

**చందంపేట నీలగిరి వార్త**



దేశంలో వివిధ వర్గాలకు అందుతున్న రిజర్వేషన్ల అమలు తీరు గురించి విస్తృతస్థాయిలో చర్చతో పాటు సమీక్షించాల్సిన అవసరం ఉందని బహుజన రాజ్య పార్టీ పూలే అంబేద్కర్ అధ్యక్షుడు లాలూ నాయక్ రమావత్ అభిప్రాయపడ్డారు. సోమవారం చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి ధర్మ తండా లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి చదువు ఇతర రంగాలలో రిజర్వేషన్ల ఫలాలు ఎంతమందికి అందాయి? క్షేత్రస్థాయిలో చాలామంది లంబాడీలకు అందని ద్రాక్షగా మిగిలిందని ఈ నేపథ్యంలో లంబాడి జాతీయ క్రిమిలేయర్ ప్రక్రియను తీసుకురావాలని కోరారు. అప్పుడే నిజమైన అర్హులైన పేదలకు రిజర్వేషన్ల ఫలాలు పొందుతారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ల వెలుసుబాటుని పదేళ్లకే పరిమితం చేయగా దేశంలో రాజకీయ అవసరాలు ఓటు బ్యాంకు కోసం రిజర్వేషన్ల ఫలాలు పెంచుతూ పోతున్నారన్నారు. అప్పట్లో అంబేద్కర్ 3 పూటలు తిండి తింటున్న వారికి రిజర్వేషన్స్ అవసరమా? అసలు తిండి కి లేని పేదరికంలో మగ్గుతున్న వారికి అవసరమా? అని ప్రశ్నించారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఉన్నత స్థాయిలో ఉన్న లంబాడి జాతి సోదరులకు రిజర్వేషన్లు వెసులుబాటును పొందుతున్నారు . అలాగే ఈ ఫలాలు దక్కని వారు అనేకమంది ఉన్నారు. దీని గురించి విస్తృత స్థాయిలో చర్చ జరగాలని లాలూ నాయక్ రమావత్ అభిప్రాయపడ్డారు. వివిధ వర్గాలకు అందుతున్న రిజర్వేషన్లలో సంపూర్ణ సంపన్న శ్రేణిని తొలగించి క్రిమిలేయర్ ను అమలు గురించి వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ఈ దిశగా పాలకులు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. అన్ని పార్టీలను ఆహ్వానించి విస్తృత చర్చలు జరిపి ఒక కార్యచరణ రూపొందించాలన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంచాలంటూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 16**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో వికలాంగుల పెన్షన్ పెంచాలని తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో సోమవారం వి హెచ్ పి ఎస్ మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు అనంతరం తాసిల్దార్ ఆఫ్షా పర్వీన కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి బాలయ్య మాదిగ మాట్లాడుతూ పెన్షన్ దారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఇచ్చే 2000లో నుండి వికలాంగులకు 6000 ల రూపాయలు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు మరియు గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని వాగ్దానం చేసి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేసినారు కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగుల వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏమాత్రం సరిపోవడం లేదు దీనివల్ల వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయి ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజులపాటు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు నిస్సాయస్థితి లో ఉన్నారు ఇప్పటికే ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్న వికలాంగులు వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క పరిస్థితి గమనించి ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కొరిశాల లింగయ్య మాదిగ రాంపాక వెంకన్న తేలు కుంట్ల అంజయ్య దుగ్యాల అశోక్ రావు మాతంగి బుచ్చమ్మ కొడిశాల మంగమ్మ కందుకూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బజార్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో బీపీ షుగర్ కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు ఈ శిబిరంలో 100 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేసే 12 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ కంటి సమస్యలతో ఎవరు బాధపడవద్దని పట్టణంలోని 20 వార్డులలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి , జెడ్ సి మాకం వనం శ్రీనివాసులు ఆప్తమాలిస్టు హరి , తులసి తదితరులు పాల్గొన్నారు.



# హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 వేలు ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

పీఏ పల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన దండుగుల కళ్యాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్నది. రెండు నెలల క్రితం సాగర్ హైవే పై తన తండ్రి తో వెళ్తుండగా ఆక్సిడెంట్ అయింది. అక్కడికక్కడే నాన్న చనిపోవడం జరిగింది. కళ్యాణి కి రెండు కాళ్ళ కి బలమైన గాయాలు తాకడంతో తను కూడా ఆసుపత్రి పాలు అవడం ఆర్థికంగా ఇబ్బంది పడడం జరిగింది. ఎంబీబీఎస్ చదువుతుండడంతో చదువు ను మధ్యలో ఆపకూడదని మన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సహాయం కోరడం జరిగింది.
హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున 30,000/- ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అన్వేష్, నరేష్, సాయి, కృష్ణ, వెంకటేష్, సుమన్ పాల్గొన్నారు.



# దండ భాస్కర్ టీవీ5 రిపోర్టర్, సిటీ కేబుల్ చిత్రపటానికి నివాళులు అర్పించిన బి ఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 15**

మిర్యాలగూడ పట్టణం ఈదులగూడకు చెందిన సీనియర్ రిపోర్టర్ దండ భాస్కర్ టీవీ5, సిటీ కేబుల్ ఇటీవలే పరమపదించారు.. కాగా వారి దశదినకర్మను వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని షాబునగర్లో గల ఏఆర్సి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.. ఇట్టి పెద్దకర్మకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని భాస్కర్ చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారు.



కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, ఆంగోతు హాతిరాం నాయక్, గంటా శ్రావణ్ రెడ్డి, ఐల వెంకన్న, ఎర్రమల దినేష్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, రమావత్ వినోద్ నాయక్, లింగా నాయక్, రమేష్ నాయక్, బాలా నాయక్, రవి నాయక్, సీనియర్ పత్రిక విలేకరులు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు మరియు భాస్కర్ కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు తదితరులు ఉన్నారు..

# ఇంజనీర్ ను సన్మానించిన లయన్స్ క్లబ్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పుట్టంగండి ఏడి ఇంజనీర్ లయన్ వస్కుల సత్యనారాయణ ను ఇంజనీర్స్ డే ని పురస్కరించుకొని దేవరకొండ లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీర్గా ఎన్నో సేవలు అందిస్తూనే లయన్స్ క్లబ్ లో సైతం అమోఘమైనటువంటి కార్యక్రమాలతో పాటు లయన్స్ క్లబ్ ని గ్రామీణ ప్రాంతాలకు సైతం తీసుకువెళ్లి అనేక మైన మెగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారని తెలిపారు. ఒక ఇంజనీర్ గానే కాకుండా సామాజిక స్పృహ ఉన్నటువంటి ఉద్యోగిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్ గాజుల రాజేష్ ,వనం శ్రీనివాసులు, ఇడం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పద్య కవి విశ్వకర్మకు జాతీయ పురస్కారము

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ సాహితి సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ విశ్వకర్మ జాతీయ పురస్కార సందర్భముగా వివిధ రంగాలలో నిష్ణాతులైన 200 మంది కళాకారుల కు 14 ఆదివారము రోజున సెప్టెంబర్ సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ లో పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో ప్రధానోత్సవం సందర్భముగా దేవరకొండ వాసి సామాజిక సేవా రంగము కవితా రంగములలో ఉన్నటువంటి కేశవాచారి చిలుకూరి కి డాక్టర్ వంగాల శాంతి కృష్ణ శ్రీ వీర ధర్మేంద్ర స్వామి వారల చేతుల మీదుగా పురస్కారము అందుకున్నారు ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకు చెందిన వారు పురస్కారములు అందుకున్నారు ఇట్టి కార్యక్రమమునకు శ్రీ చొ ల్లేటి కృష్ణమాచారి కౌలే జగన్నాథం నారాయణ దాసు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ముగ్గురు ఇంజనీర్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మున్సిపల్ ఏఈలు రాజు, శక్రు నాయక్ మధు లకు లయన్స్ భవనంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ ఇంజనీర్ లో సేవలు వెలకట్టలేని వారు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని తెలిపారు. వారిని సన్మానించుకోవడం మన వీధి అని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ శ్లోకానికి ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి ,జెడ్ సి వనం శ్రీనివాసులు ,ఆప్తమాలిస్టు హరి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నీలగిరివార్త/ నల్గొండ/ సెప్టెంబర్ 15**

లిమహాత్మా గాంధీ యూనివర్సిటీలో 4వ స్నాతకోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అనంతరం యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ తో కలిసి పలు కార్యక్రమాలలో నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్ మిర్యాలగూడ సభ్యులు లక్ష్మారెడ్డి . నల్లగొండ జిల్లా %ఎూ% శరత్ చంద్ర పవార్. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు



# పోషన్ "బీ "పడాయి "బీ" శిక్షణ

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ వారి ఆధ్వర్యంలో "పోషన్ బీ పడాయి బీ" ట్రైనింగ్ ను మండల పరిధిలోని టీచర్స్ అందరికి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషణ అవసరం మరియు చదువు అవసరం అని తెలియచేయడం జరిగింది,ఏసీడిపిఓ అనురాధ దీనిలో భాగంగానే బాల్య రంభ దశ విద్య మరియు అభివృద్ధి చాలా అవసరం,కాబట్టి ప్రతి బిడ్డకు మంచి పౌష్టికాహారం అందిస్తూ దానితోపాటు బిడ్డ అన్ని రకాలుగా ఎదగడానికి ,అన్ని అవకాశాలను కల్పిస్తూ , బిడ్డ సమగ్ర అభివృద్ధికి మన వంతుగా మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారం అందిస్తూ దానితోపాటు బిడ్డ శారీరకంగా, మానసికంగా,సామాజికంగా ఎదగడానికి ప్రీస్కూల్ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని టీచర్లకు ఆదేశించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టీచర్స్ అందరికి కొన్ని ఆక్టివిటీస్ చేపిస్తూ ప్రాక్టికల్ గా చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఎన్ రాధా, ఎం విజయలక్ష్మి , డి చిట్టెమ్మ, జి మెరీ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అంతయ్య అలాగే మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# సాయి ప్రియ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 15**

మునగాల:మండలపరిధిలోని సాలార్జంపేట ( ఎస్ ఎం పేట) గ్రామానికి చెందిన స్వర్గీయ దాసోజు సాయి ప్రియ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.సోమవారం ఎమ్మెల్యే వారి గృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు,ఈకార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎలక నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రచారకార్యదర్శి మాతంగి బసవయ్య, ఉత్తం పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటి వేలాద్రి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, వెన్నెపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ.ఎఫ్.జిల్లా కార్యదర్శి ఎం. రాంబాబు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 15**




మునగాల: ట్రాన్స్పోర్ట్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి రవాణ రంగం లో కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నా వారి సమస్యలను పరిష్కరించాలని ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాంబాబు ప్రభుత్వం డిమాండ్ చేశారు.సోమవారం ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యు. ఎఫ్.) సిఐటియు అనుబంధ సంఘం మండల ప్రథమ మహాసభల సందర్భంగా ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లాకార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ, రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళలకు ఉచిత బస్సుల వలన స్వయం ఉపాధిపొందుతున్న ఆటో కార్మికుల ఉపాధి కోల్పోయారన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని. వారు ప్రభుత్వాలను కోరినారు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులకు బచ్చల కూర స్వరాజ్యం, ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కోశాధికారి జె కిషోర్ కమిటీ సభ్యులు జీ వెంకటేశ్వర్లు జి శ్రీను, జబ్బారు పాల్గొన్నారు.అనంతరం ఏ.ఐ.ఆర్. టి.డబ్ల్యూ.ఎఫ్.మండలనూతన కమిటీనిఎన్నుకోవడంజరిగింది. గౌరవ అధ్యక్షులుగా సుంకరి అంజయ్య, అధ్యక్షులుగా జె కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, విజయ్ కుమార్, ఎన్ గోపి, కార్యదర్శిగా జే నరేష్,సహాయకార్యదర్శులు జి వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, పి ప్రసాద్, కోశాధికారి కె ఈదయ్య, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# భగలాముఖి పీఠంలో పాల్గొన్న శృంగేరి పీఠాధిపతులు

**నీలగిరి వార్త :**



తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ భగలాముఖి శక్తిపీఠం నర్సాపూర్ మండలం శివంపేట్ లోని వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శృంగేరీలోదక్షిణామ్నాయశృంగేరీజగద్గురువులు శ్రీశ్రీశ్రీవిధుశేఖర భారతీస్వామివారు శివంపేటలో స్థాపించబోయే శ్రీశారదాంబను పూజించి, శాస్త్రుల వేంకటేశ్వరశర్మని ఆశీర్వదిస్తున్నసందర్భం ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న రహదారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తాళ్లపూడి మండలం మెయిన్ రహదారి పెద్ద పెద్ద గోతుల ఏర్పడి చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తుందని మాజీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు వైసిపి నేత తోట రామకృష్ణ ఆరోపించారు . మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు తాళ్లపూడి మెయిన్ రోడ్డు పెద్ద పెద్ద గోతులు ఏర్పడి చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తుందని వైసిపి నేత తోట రామకృష్ణ సోమవారం తాళ్లపూడి మెయిన్ రోడ్డు వద్దకు చేరుకునే రోడ్డును పరిశీలించి అనంతరంఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఎటువంటి అభివృద్ధి జరగలేదని నిత్యం అనేకమంది ప్రజలు రాకపోకలు సాగించే తాళ్లపూడి ప్రధాన రహదారి గుంతల ఏర్పడి చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తుందని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారుల స్పందించి వెంటనే రోడ్డు కి మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# భువనగిరి టు గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి ఏడు కోట్లు మంజూరు

## జాతీయ రహదారి 70 కిలోమీటర్ల వరకు రోడ్డు మరమ్మత్తుచేపడతాం!

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు రూ.76 లక్షలు

## భువనగిరి పట్టణంలో అన్నిచౌరస్థాల సుందరీకరంగా తీర్చిదిద్దుతాం!

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి 70 కిలోమీటర్ల వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు రూ. 7 కోట్లు నిధులు మంజూరయ్యాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు రూ.76 లక్షలు మంజూరు అయ్యాయి, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. భువనగిరి పట్టణంలో అన్నిచౌరస్థాల సుందరీకరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. భువనగిరి అభివృద్ధి పై అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్, నేషనల్ హైవే డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జగదేవ్ పూర్ రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాలపై అధికారులతో మాట్లాడి ఆ రోడ్డుపై ఒక నివేదిక ఇయ్యాలని ఎమ్మెల్యే కోరారు. భువనగిరి పుర ప్రముఖులు వివిధ పార్టీ నాయకుల తో సమావేశమై ప్రతి ఒక్క సమస్యపై చర్చించి భువనగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు.



# మ్యానువల్లో పేరుకుపోయిన మురికి నీరు తొలగింపు హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎనిమిదవ వార్డులో మ్యానువల్ నిండిపోయి మురికి నీరు రహదారిపై అనేక రోజుల నుండి పారుతుండడంతో కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులకు విన్నవించారు.మున్సిపల్ శానిటేషన్ అధికారులు సోమవారం స్పందించారు. మాన్యువల్ నుండి మురికి నీరును తొలగించడం కోసం ప్రత్యేక మిషన్ తెప్పించి శుభ్రం చేశారు . దీంతో ఎంతో కాలంగా దుర్గందానికి గురవుతున్న కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, జవాన్ శరత్ , మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలు వక్రీకరణలు సమావేశాన్ని జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ముఖ్య అతిధులు సిపిఎం పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 16**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో సాయుధ పోరాట వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై కరపత్రం ఆవిష్కరించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో సోమవారం సాయిధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 17న జరిగే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జీవీ వి ఫంక్షన్ హాల్ లో జరుగు తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలు వక్రీకరణలు అనే అంశంపై జరుగు సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు అనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం జరిగినటువంటి మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఆ పోరాటంలో సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు వక్రీకరిస్తున్నాయని అన్నారు మట్టి మనుషులు ఉవ్వెత్తు కథనరంగంలోకి దూకి సాయుధ పోరాటం ద్వారా దొరల గడీలను బద్దలు కొట్టి దూకి దోపిడి పీడనల నుండి విముక్తి గావించబడ్డారని అన్నారు ఈ పోరాటంతో సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలు సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈనెల 17వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్ హాజరవుతున్నారని తెలిపారు కావున ఈ సమావేశానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్ పాల్వాయి కవిత కొంపెల్లి నాగయ్య నాయకులు రాములు రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

## బీసీ విద్యార్థి సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు

## పోలంపల్లి సుధాకర్ గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 15**



మునగాల:తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ తక్షణమే విడుదల చేయాల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం లో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడ్డది అని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు కట్టబెడుతూ, పేద విద్యార్థులు స్కాలర్ షిప్ మీదే విద్యని కొనసాగిస్తున్న విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నేటికి ఎనిమిది వేల కోట్ల రూపాయలను పెండింగ్ పెట్టడం వలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, అలాగే కళాశాల యజమాన్యం కూడా అత్యధిక అప్పులు చేసి భవనాలకు అద్దె చెల్లిస్తున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. అలాగే ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ప్రైవేట్ కళాశాలల యజమాన్యం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యజమాన్యం స్కాలర్ షిప్ మీద విద్యార్థులను కళాశాలలో చేర్చుకునే పరిస్థితి లేకుండా పోయింది అని తెలిపారు. పేద విద్యార్థులు స్కాలర్ షిప్ ఆధారపడి చదువుకుంటున్న ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని, లేనిపక్షంలో కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని. స్కాలర్ షిఫ్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు అని తెలిపారు.

# ఎమ్మార్పీ ఎస్, విహెచ్పిఎస్, సిహెచ్.పి.ఎస్,ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసిన చేయూత పెన్షన్ దారులసంఘం నాయకులు

## ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 15**




మునగాల:వికలాంగుల,వృద్ధుల మరియు చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000నుండి 6000 మరియు వృద్ధుల కు మరియు చేయూత పెన్షన్ దారులకు 2000నుండి 4000ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలోభాగంగా మునగాల తహసీల్దార్ కార్యాలయాన్ని, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, సిహెచ్.పి.ఎస్.ఆధ్వర్యంలో ముట్టడించడంజరిగింది, ఈసందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వృద్దులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లను పెంచి,కాండరాల క్షీనత గలవారికి15000 పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున నిరసన ధర్నాకార్యక్రమాలు నిర్వహించి సెక్రటేరిట్ ముట్టడిస్తామని హేచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, చేయూత పెన్షన్ దారులు, కొత్తపల్లి గోపయ్య, పంది గోపమ్మ, లంజపల్లి లింగమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ,లక్ష్మి, మల్లేశ్వరి, పుల్లమ్మ, మైసమ్మ, తిరుపమ్మ, రఘునాథం,లంజపల్లి వెంకయ్య, అక్కమ్మ, సుజాత, లంజపల్లి వెంకయ్య,కందుల వెంకటమ్మ, కీత సీతారావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 82 దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 15.**

ముదిగొండ మండలం కట్టకూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం పర్యటించి, పార్టీ కార్యకర్తలను పరామర్శించారు.గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొత్తపల్లి రవి తల్లి కొత్తపల్లి భారతమ్మ ఇటీవల మరణించడంతో, పార్టీ నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన పార్టీ గ్రామ కార్యదర్శి రెంటాల శ్రీను ఇటీవల కాలుకు గాయం కావడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ పరామర్శలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు వాచపల్లి లక్ష్మారెడ్డితో పాటు బంక మల్లయ్య, చెరుకుపల్లి బిక్షం, కొత్తపల్లి నాగార్జున, తోట నరేంద్ర, అంజయ్య, జిల్లా లక్ష్మయ్య, బొడ్డు రమేష్, రెంటాల వెంకన్న, తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ముదిగొండలో ప్రధాని మోదీ జన్మదినోత్సవం 'సేవా పక్వాడ్' కార్యక్రమాలు ప్రారంభం

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 15.**

ముదిగొండ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం (సెప్టెంబర్ 17) సందర్భంగా 'సేవా పక్వాడ్' (సేవా వారం) కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రారంభించింది. ఈ కార్యక్రమాలు అక్టోబర్ 2 వరకు కొనసాగనున్నాయి.సోమవారం ముదిగొండలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ ప్రచారకుడు దొంతు జ్వాలా నరసింహారావు మాట్లాడారు.ప్రతి బీజేపీ కార్యకర్త తన జన్మదినోత్సవాన్ని సేవారూపంగా మార్చుకున్న ప్రధాని మోదీకి గౌరవం తెలుపుతూ, రక్తదానం చేయాలని, మొక్కలు నాటాలని, ఇతర సేవా కార్యక్రమాలలో భాగం పంచుకోవాలని ఆయన అన్నారు. పార్టీ నాయకులు ఉన్నం వెంకయ్య, పోడకల్ల శ్రీనివాస్, రంగయ్య, వినయ్, ఆశీర్వాదం, లక్ష్మయ్య, వెంకటరామయ్య మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ముదిగొండ మండలంలో కొత్త జిపిఓ బాధ్యతల స్వీకరణ

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 15.**

ముదిగొండ మండలంలో ఇటీవల కొత్తగా నియమితులైన గ్రామ పంచాయతీ అధికారులు (జిపిఓలు) తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మండల తహశీల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సమావేశంలో జిపిఓలు మాట్లాడుతూ, భవిష్యత్తులో గ్రామ స్థాయిలో పాలనను మెరుగుపరచడానికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. తహశీల్దార్ కొత్త జిపిఓలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అంకితభావంతో, అధికారులందరితో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# పెద్దమండవలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 15.**

ముదిగొండ మండలంలోని పెద్దమండవ గ్రామంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి విస్తృత జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు.సిపిఎం నేతలు మాట్లాడుతూ గ్రామస్తులు అనేక సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇప్పటికే మంజూరైన ఇళ్ల బిల్లులను ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కోరారు.గ్రామ ప్రజల హక్కుల కోసం పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 15:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సీ గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు



విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని, తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

## టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన

## మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతిధి, సెప్టెంబర్ 15:**

జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో...టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

**నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో**




**జర్నలిస్టులు నిరసన**

తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కలవకొలను హరీష్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్, టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, సంతోష్, కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్, మహేందర్, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు శ్రీధర్, నారాయణ, సత్యనారాయణ, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యు ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిగొండలో ఎమ్మార్వో, ఎండీఓ కార్యాలయాల ముట్టడి

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 15.**

ముదిగొండ: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ముదిగొండ మండలంలోని ఎమ్మార్వో, ఎండీఓ కార్యాలయాలను ముట్టడించారు. వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు టూరుగడ్డి అంజయ్య, వికలాంగుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేందర్, పోరాట సమితి రాష్ట్ర నాయకుడు పాలకుర్తి సీత రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నిరసనను వికలాంగుల హక్కుల పోరాట సమితి ముదిగొండ మండల అధ్యక్షుడు గుంజులూరి రాంబాబు అధ్యక్షత వహించి నడిపించారు. ఈ నిరసనలో ఎస్కే సైదా పాషా, తుడుం రమాదేవి, వెంకట రమణ, బొందల ఉపేందర్, మల్లారపు రామారావు, పంతులు రాములు, వేర్పుల వెంకయ్య, మంగమ్మ, కట్టకూరి, వాళ్ళాల వెంకటేష్, రాంప్రసాద్ వంటి పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్ ఇంఛార్జ్ ఎల్. భద్రం, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పరిశాల నాగేశ్వరరావు, గోపాలరావు మాదిగ, కోలికపొంగు వెంకటరావు మాదిగ, మునిష్ మాదిగ, ఆర్కే మాదిగ ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేరుసుల వీరబాబు కూడా పాల్గొన్నారు.ఈ ముట్టడికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య వచ్చి సంఘీభావం తెలిపారు. వందలాది మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, భవిష్యత్తులో మందకృష్ణ ఇచ్చే ఏ పిలుపునైనా ముందుండి నడిపించాలని ఇనుప ఉపేందర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గ్రామపాలనాధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి**

**గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్ లు అందజేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-15:

నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు, పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన



సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నూతన గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు సోయి తో మెలగాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విహెచ్. హనుమంతరావు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీసీలు బీసీ భావజాలాన్ని పెంచుకుని మరింత సోయి తో మెలగాలని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ రాజ్య సభ సభ్యులు విహెచ్ హనుమంతరావ్ అన్నారు. ప్రముఖ బీసీ సాహిత్యకారుడు డా.చింతం ప్రవీణ్ కుమార్ రాసిన సోయి బీసీ ఉద్యమ సాహిత్య పుస్తకాన్ని విహెచ్ ఆవిష్కరించి మాట్లాడారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అక్కల తిరుపతి వర్మ ఆధ్వర్యంలో ఇవ్వాళ హైదరాబాద్ ఎల్బీ క్లబ్ ప్రాంతంలో విహెచ్ చేతుల మీదుగా సోయి పుస్తకం ఆవిష్కరించబడ్డది. భావజాల వ్యాప్తి అనేది బీసీ ఉద్యమంలో అత్యంత ముఖ్యమైన విషయమని ఈ సోయి ఆ పాత్రను సంపూర్ణంగా పోషించిందని విహెచ్ అన్నారు. ఈ సందర్భంగా అక్కల తిరుపతి వర్మ మాట్లాడుతూ గతంతో పోల్చితే ఇప్పుడు బీసీ ఉద్యమాలు అత్యంత చైతన్యవంతంగా ఉన్నాయని గ్రౌండ్ లెవెల్ కి ఈ ఉద్యమం ఇంకా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి,లక్ష్మణ్,శ్రీకాంత్ గౌడ్,హైకోర్టు అడ్వకేట్ ఈసీ మెంబర్ ముత్తే అంజలి దేవి తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి

**ఈ నెల 21న చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు.**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.



# ఇండోర్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ ఐసిసిసి కేంద్రాల సందర్శన

**క్షేత్ర స్థాయి లో సందర్శించిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్టడీ టూర్ లో భాగం గా ఆదివారం మధ్యప్రదేశ్ లోని ఇండోర్ చేరుకున్న నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు కార్పొరేటర్లు అధికారుల బృందం సోమవారం అక్కడ ఏర్పాటు చేసి విజయవంతం గా నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు ఐసిసిసి కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించారు.ఇందులో భాగం గా ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు ఐసిసిసి కేంద్రాన్ని సందర్శించారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ సందర్శనలో భాగంగా ఆరు రకాల చెత్తను సేకరించే విధానాలను పరిశీలించారు, డ్రై వేస్ట్ ఛాంబర్ వెట్ వేస్ట్ చాంబర్ ప్లాస్టిక్ వేస్ట్ ఛాంబర్ హజార్డస్ వేస్ట్ సానిటరీ వేస్ట్ ఈ- వేస్ట్ ఛాంబర్ లో వేరు వేరు గా అక్కడ ఉన్న సిబ్బందికి అందజేయడం తో పాటు అట్టి వాహనాలు ట్రాన్స్ఫర్ స్టేషన్లో ఉన్న సర్వీసింగ్ సెంటర్ వద్ద శుభ్రం చేసుకుని వెళుతున్నాయి.

ఐసిసిసి సెంటర్ లో అన్ని రకాల సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వాహనాల జీపిఎస్ ట్రాకింగ్ సిస్టం ను పరిశీలించి ప్రతి చెత్త ఆటో వాహనానికి వారికి నిర్దేశించిన ప్రాంతం నుండి అన్ని గృహాల నుండి ఎంత శాతం చెత్త సేకరించింది అనే సమాచారము( డేటా) ను సేకరించి విధానాన్ని సిబ్బంది వివరించారు.అనంతరం 311 అనే ఆప్ ద్వారా వివిధ రకాల సేవలను అందించడం తో పాటు గ్రీవెన్స్ ను తెలియజేయడం తో పాటు అట్టి గ్రీవెన్స్ ను మేయర్ కు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ కు అనుసంధానం చేయడమే కాకుండా మేయర్ కు కూడా గ్రీవెన్స్ వివరించే విధంగా యాప్ ను రూపొందించడం జరిగింది ఇందులో ప్రత్యేకంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తెలిపే విధం గా ఏర్పాటు ఉందని ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు సంబంధిత అధికారి దాన్ని పరిష్కరించారో లేదో తెలియజేయడంతో పాటు సిటిజన్ యొక్క అభిప్రాయాన్ని తెలియజేసే విధంగా పొందుపరిచారు అంతేకాకుండా వివిధ రకాల సేవలను ఈ యాప్ లో నమోదు చేసి అందుబాటు ఉంచారు.ఈ పరిశీలనలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, సి ఎం హెచ్ ఓ, డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఇంజనీర్స్ డే"

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే, ఇంజనీర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈవీ శ్రీనివాస్ రావు, గౌరవ అతిథిగా నిట్ ప్రొఫెసర్ పీవీ రావు, ముఖ్య అతిధిగా సాంకేతిక విద్యాశాఖ రిటైర్డ్ ఆర్జేడీ పల్లేరు ఎల్లయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సంధర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశ్యించి వారు మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ అభివృద్ధికి కారకులు అని అన్నారు. గివ్ బ్యాక్ టూ సొసైటీ మాదిరిగా కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు కళాశాల అభివృద్ధిలో, భవిష్యత్ విద్యార్థులకు మార్గదర్శకత్వం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ సంధర్భంగా నిట్ ప్రొఫెసర్ పీవీ రావు కళాశాల సివిల్ బ్రాంచ్ మెరిట్ విద్యార్థికి రూ. 5,000/- నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఈవీ శ్రీనివాస్ రావు వారి తండ్రి ఇ.వి. రమణా రావు పేరిట కళాశాల టాపర్ కి రూ. 5,000/- నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ ప్రోత్సాహక నగదు బహుమతిని ఇకముందు ప్రతీఏటా మెరిట్ విద్యార్థులకు అందజేస్తామని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను, మెరిట్ విద్యార్థులకు మెడల్స్ ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల భోధనా, భోదనేతర సిబ్బంది విద్యార్థులు కార్యక్రమ అతిధులను పూలమొక్క, శాలువా, మెమెంటోలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల శాఖాధిపతులు గుగులోత్ మోతీలాల్, ఎస్. రవీందర్, డా. ఎ.శ్రీనాథ్, యం. శ్రీనివాస్, డా. వై.సుధ, బి. ఎల్లస్వామి మరియు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, ఓఎస్ఏ ప్రతినిధులు ఉమేందర్, సతీష్ రెడ్డి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, డీఈ రవిందర్, ఏఈ మహేందర్, ఏఈ అజీజ్ ఖాన్, భిక్షపతి, దొడ్డిపల్లి కుమార్, పూర్ణచందర్, ఎగ్గిడి వేణు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# తిరుమల తిరుపతి స్వామివారిని దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర దంపతులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు సోమవారం తెల్లవారుజామున కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు,ఆలయ అధికారులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలతో పాటుగా వారి కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని మనవళ్లు సనవ్,సౌరవ్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్-సమంత, వారి కూతురు, తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.కేసీఆర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి:ఎంపీ రవిచంద్ర తెలంగాణ రాష్ట్రం,ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని, తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు ప్రజా జీవితంలో వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.



# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి.

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా కన్నన్ శ్రీ కృష్ణ తిరునక్షత్ర వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం స్థానిక శ్రీ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం నర్సంపేట లో శ్రీ విశ్వావసు నామ భాద్రపద మాసం బ.అష్టమి సోమవారం రోజున శ్రీ వైష్ణవ నామ్ గోకులాష్టమీ పర్వదిన సందర్బంగ సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము సాయంత్రం వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమం లో మహిళలు భక్తులు విటి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ముమ్మందు ఆలయ అర్చకులు శ్రీ సాయి శర్మ, రంగనాథ స్వామి శ్రీ కృష్ణ జన్మ కన్నన్ తిరునక్షత్ర తనియ విన్నపం చేశారు, ఈ సందర్బంగా అర్చకులు మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు భగవద్గీత లో ఇలా అంటున్నాడు ఎవరిలో ఆనందం ఉందో, ఎవరిలో వెలుగు ఉందో, ఆ యోగి శాశ్వత ఆనందాన్ని పొందుతాడు, భౌతిక సాధన కాదు, అంతర్గత అమరిక నిజమైన ఆనందానికి మూలం అని తెలియజేస్తుంది గీతా సారము మరొకటి జీవిత ఐక్యతను అనుభవించేవాడు అన్ని జీవులలో తన స్వభావాన్ని, అన్ని జీవులను తన ఆత్మలో చూస్తాడు ప్రతిదానినీ నిష్పాక్షిక దృష్టితో చూస్తాడు, అంటే ద్వేషం వదలాలి, సమ దృష్టి తో చూడాలి అని తెలుసుకోవాలని చెప్పారు, చివరగా తీర్ధ ఘోస్థి తో కార్యక్రమం ముగించారు.



# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి కి నివాళులు అర్పించిన చల్మెడ

## వేములవాడ బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు సోమవారం కర్ర శ్రీహరి స్వగ్రామమైన శనిగరంకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వెళ్ళి వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు వారి వెంట నాయకులు కల్వకుంట్ల ప్రమోద్ రావు బుద్ధినేని నర్సింగరావు పుల్లెల శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# వేములవాడ పట్టణంలోని పరిధిలో గల వరి పత్తి పంటల పరిశీలన

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామంలో వరి మరియు పత్తి పంటలను పరిశీలన చేయడం జరిగింది వరిలో కాండం తోలుచు పురుగు నివారణకు కార్తప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు లేదా లంబిడా సైహలొత్రిన్ 400 %ఎశ్రీ% ఎకరానికి పిచికారీ చేయాలి అలాగే బాక్టీరియా తెగులు కోసం స్ట్రెప్టోమైసిన్ 40 గ్రాములు ఎకరానికి, మరియు పాముపుడ తెగులు కోసం హేక్సకనాజోలు 400 %ఎశ్రీ% ఎకరానికి పిచికారీ చేయాలి అని చెప్పడం జరిగింది పత్తి లో నీరు నిలిస్తే మొదట తీసివేయాలి అదేవిధంగా దోమ నివారణకు ఆస్మిట్ 300 గ్రాములు మరియు గులాబీ రంగు పురుగు నివారణకు క్లోరోపీరిఫోస్ 400 %ఎశ్రీ% పిచికారీ చేయవలెను అదేవిధంగా డిజిటల్ పంట నమోదు ప్రక్రియ మొదలైంది అందరు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి తో నమోదు చేయించుకోవాలి అని సూచిండడం జరిగింది పాల్గొన్నవారు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు



# వేములవాడ రాజన్న ఆలయనికి వచ్చే భక్తుల రక్షణకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు

## ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు క్యూలైన్ మేనేజ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి

## భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆలయ భద్రత భక్తుల ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాలసిన భద్రత ఏర్పాట్లపై వివిధ శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పూర్తి చేసుకునుల ఏర్పాట్లు చేయాలని ఆలయాల అధికారులను ఆదేశించారు ఆలయ ప్రాంగణం గోపుర ద్వారాలు క్యూలైన్‌లు పార్కింగ్ ప్రదేశాలు ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చ లన్నారు భక్తులు క్యూలైన్‌లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ జాడేది?

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




ప్రభుత్వ అసమర్థత వల్ల సుమారుగా మూడు లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కాలేజీలకు రీయింబర్స్ బకాయిలు చెల్లించక పోవడం వల్ల కాలేజీలో సర్టిఫికెట్లు ఇవ్వడానికి యాజమాన్యాలు సతాయిస్తున్నారు గత ప్రభుత్వంలో ఏనాడు కూడా కాలేజీలకు ఒక్క రూపాయి బకాయి లేకుండా ఇచ్చామని కాంగ్రెస్ నాయకులు మాటలే తప్ప చేతలు లేవని ఆయన అన్నారు విద్యార్థుల భవిష్యత్తును జీవితాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాలేజీలకు బకాయి ఉన్న రీఎంబర్స్ మెంట్ ను వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో ఇంజనీర్స్ డే సందర్భంగా సిబ్బందికి సత్కారాలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఇంజనీర్స్ డే సందర్భంగా ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆలయ ఈఓ ఆలయ కార్య నిర్వహణాధికారి ఎల్ రమాదేవి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొని ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు ఇచ్చట ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సౌత్ ఇండియా కరాటే పోటీల్లో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ రేకుర్తిలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో గౌతమ్ విద్యార్థులు తమ కరాటే నైపుణ్యాన్ని ప్రదర్శించి పతకాలు సాధించడం విశేషం విజేతలకు నిర్వాహకులు మెడల్స్ అందజేసి అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు కరాటే వంటి క్రీడలను నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ పెంపొందుతుందని పేర్కొన్నారు క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించేలా గౌతమ్ విద్యార్థులు సిద్ధమవుతున్నారని తెలిపారు విద్యార్థుల ప్రతిభపై తాను గర్వపడుతున్నానని వారికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్ మాట్లాడుతూ గౌతమ్ విద్యార్థులు ప్రతీ రంగంలో ముందంజలో ఉన్నారని క్రీడలు విద్యలో సమానంగా ప్రతిభ కనబరుస్తుండటం పాఠశాలకి గర్వకారణమని అన్నారు విజేతలైన సిహెచ్ శ్రేయ ఎండి షాజీన్ డే సాత్విక్ బి హనీష్ ఈ శివప్రసాద్ సిహెచ్ సాత్విక్ బి రిషి చందన్ ఎన్ హర్షిత్ ఆర్ హర్ష ఈ ప్రణతి బి మనివర్ధన్ కే మను సిహెచ్ సూర్య, సుశీల్ ఎస్ గోవర్ధన్ విశ్వంత్ ఏ హరిని తదితర విద్యార్థులను ప్రిన్సిపల్ హరికిషన్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# పుట్టిన రోజు వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లెలో జరిగిన పొన్నాల శ్రీకాంత్ లావణ్య కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి చేపూరి నర్సయ్య విక్కుర్తి సాయి గౌడ్ గడ్డం ప్రశాంత్ విక్కుర్తి శ్రీను పొన్నాల మల్లేశం వనపర్తి సురేష్ అలిశెట్టి రవీందర్ పొన్నాల మల్లేశం తదితరులు.




# ఘనంగా జాతీయ హింది బాష దినోత్సవం

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.శరత్ కుమార్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ హిందీ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది బారత రాజ్యాంగం గుర్తించిన 22 అదికార బాషలో హింది ఒకటి. హింది మనదేశపు సంస్కృతి సభ్యతలకు అభివృద్ధికి అద్దం పడుతుంది కాబట్టి జాతీయ హింది బాష దినోత్సావాన్ని వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్య క్రమంలో బాగంగా హింది ఉపన్యాసకులు అయిన సి.వెంకటేశ్వర్లు సారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరతకుమార్ ఎన్సిఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ అశోక్ జయి భరత్ రెడ్డి శేఖర్ గోపి మహేందర్ రెడ్డి అంజయ్య స్వప్న జ్యోతి అరుణ లత మంగమ్మ దేవయ్య మహెందర్ దేవెందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణ విమోచన దినోత్సవ సన్నాక సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవానికిసంబంధించిన గోడప్రతులు,కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు ,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు , రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ , కిసాన్ మోర్చ నాయకులు గంగారెడ్డి , జిల్లా నాయకులు మహారాజుల మురళి పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్ మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు , మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ప్రధాన కార్యదర్శిలు కుచులకంటి శంకర్,శ్రీను ,అశోక్ ,మహేందర్ ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ కోశాధికారి గజానంద్ సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి , సతీష్ ,రాములు యువ నాయకులు శివ ,సాయిలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్ వాడీలకు ఇవాల్సిన బెనిఫిట్స్ ఇవ్వండి

## - ప్రభుత్వాన్ని కోరిన అంగన్ వాడీలు

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంటి ముట్టడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అంగన్ వాడీలకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుంటే బస్టాండ్ లో అడుక్కుతినే పరిస్థితి వస్తుందని అంగన్ వాడీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నలభై ఏళ్ల సర్వీసు పెట్టుకుని బస్టాండులో అడుక్కు తినే పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు సోమవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంటిని ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. షబ్బీర్ అలీ రావాలని డిమాండ్ చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అంగన్ వాడీలతో మాట్లాడుతూ, షబ్బీర్ అలీ స్థానికంగా అందుబాటులో లేరని, మంగళవారం కొంతమంది తనతో వస్తే తీసుకెళ్లి కలిపిస్తానన్నారు. అంగన్ వాడీల జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాయమ్మ మాట్లాడుతూ.. పిఎంసీలు ప్రి ప్రైమరీ స్కూల్స్ ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిసి మూడు నెలల నుంచే మంత్రి సీతక్క, కమిషనర్, డైరెక్టర్లకు తామే వాటిని నిర్వహిస్తామని వినతిపత్రాలు అందజేసామన్నారు. అయినా కలెక్టర్లకు అదేశాలివ్వడంతో ఈ నెల 10 న ప్రారంభించారని తెలిపారు. దాంతో అంగన్వాడీల్లో పిల్లల సంఖ్య తగిందన్నారు. ఫేస్ రికగ్నేషన్ ద్వారా లబ్ధిదారుల ముఖాలు సరిగా రావడం లేదని, ఆ విధానం తీసెయ్యాలన్నారు. తమకు ఇచ్చిన 5జీ ఫోన్లు పని చేయడం లేదని, ఫోన్లో రెండు యాప్స్ డౌన్ లోడ్ చేయడం తమవల్ల కావడం లేదని, ఒకే యాప్ నిర్ణయించాలని కోరారు. 2024 లో దాదాపు 10 వేల మంది టీచర్లు, ఆయాలు రిటైర్మెంట్ అయ్యారని, వారికి ఇప్పటికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. వారికి ఆసరా పింఛన్ ఇస్తామని ఇవ్వలేదని తెలిపారు. ఇలా ఏది ఇవ్వకుండా పోతే తాము బస్టాండులో అడుక్కు తినాలా? అని ప్రశ్నించారు. సంగారెడ్డి బస్టాండులో ఓ టీచర్, ఆయా డబ్బులు లేక అడుక్కున్న విషయాన్ని గుర్తు చేసుకుని ఆవేదన చెందారు. ఎన్నికల మేనిఫెస్టోలో రూ.18 వేల జీతం ఇస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికి అతిగతి లేదని తెలిపారు. తమ సమస్యలు పట్టించుకోవడం లేదని, ఇచ్చిన వినతిపత్రాలు తుంగలో తొక్కుతున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 25 న చలో సెక్రెటరీయేట్ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీలు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ మూసివేత పై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి

## ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో శ్వేత పత్రం విడుదల చేయాలి

## ప్రభుత్వానికి బీజేపీ నాయకులు ప్రతాపరామకృష్ణ డిమాండ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తుండటం తో రాజన్న ఆలయం మూసివేత పై ప్రభుత్వం వెంటనే క్లారిటీ ఇవ్వాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంలో దసరా తర్వాత మూసివేస్తామని అన్నారని, దసరా తర్వాత నా ముందా అనేది శ్వేత పత్రం విడుదల చేయాలని ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో వివరణ ఇవ్వాలని అభివృద్ధిలో భాగంగా గుడి లోపల దర్గాను కూడా మార్చాలని దర్గాను ముట్టుకోకుండా హిందూ దేవాలయాల విగ్రహాలను ముట్టుకుంటే ఊరుకునేది లేదని దేవాలయం మూసివేతతో ప్రత్యక్షంగా 500 కుటుంబాలు పరోక్షంగా 3000 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పిస్తుందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే దేవాలయ అభివృద్ధిని ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో స్పష్టంగా తెలపాలని అన్నారు ఇచ్చట బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానంమహాదానం

## మై చారిటబుల్ ట్రస్ట్ వేములవాడ పితృపక్షాలలో అన్నదానం మహా పుణ్యఫలం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పితృపక్షాల సమయంలో పూర్వీకుల ఆత్మశాంతి కోసం, వారి సంతృప్తి కోసం చేసే అన్నదానం అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తారు ఈ సమయంలో చేసే అన్నదానం ద్వారా పితృదేవతలు సంతృప్తి చెంది, వంశానికి శ్రేయస్సు చేకూరుతుందని నమ్ముతారు. ముఖ్యంగా మహాలయ పక్షంలో చేసే దానానికి అనంతమైన పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఎందుకుచేయాలి?

ఆత్మశాంతి కోసం:పితృపక్షంలో చేసే అన్నదానం పితృదేవతల ఆత్మశాంతికి దోహద పడుతుంది. పుణ్యఫలం కోసం:ఈసమయంలో చేసే అన్నదానం ద్వారా కోట్లాది యజ్ఞాల పుణ్యం లభి స్తుందని పితృదేవత లకు సంతృప్తి లభిస్తుందని ప్రతీతి. వంశాభ్యున్నతి కోసం:పూర్వీకులు సంతృప్తి చెందితే వంశానికి మంచి జరుగుతుందని నమ్మకం. ఎప్పుడు చేయాలి? పితృ పక్షాలు ముఖ్యంగా భాద్రపద బహుళ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఉండే మహాలయ పక్షంలో అన్నదానం చేయడం విశిష్టమైనది.

ఎక్కడ చేయాలి?సాధారణంగా తమ పూర్వీకుల పేరు మీద లేదా పితృదేవతల ఆశీస్సులు పొందాలనే ఉద్దేశ్యంతో ఈ దానం చేస్తారు. కొన్ని సందర్భాలలో, ఈ దానాన్ని పవిత్రమైన



పుణ్యక్షేత్రాలలో లేదా అనాథ ఆశ్రమాలు, నిత్య అన్నదాన కేంద్రాలలో చేస్తారు. అనాథలకు అన్నదానం చేయడం ద్వారా పితృదేవతలు సంతృప్తి చెందుతారని భావిస్తారు పేదలకు అన్నార్తులకు అన్నదానం చేయాలి అనుకునే వారు ట్రస్ట్ ను సంప్రదించవచ్చు.

## ఏలాంటి షరతులు లేకుండా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలి

కళాశాలల బందుకు భారతీయ విద్యార్థి మోర్చ పూర్తి మద్దతు తెలుపుతున్నాము.

జిల్లాకు రావాల్సిన 70 కోట్లు విడుదల చేయాలి.

బకాయిలు విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదు.

భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.

రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కలశాలల బంద్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాము. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ ,రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం తో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు. ప్రయివేట్ విద్యా సంస్థలు బకాయిలు పెండింగులో ఉండడం వలన జీతాలు రెంట్లు ఇవ్వలేక పోతున్నారు.ఒక్క పక్క విద్యార్థులకు కూడా సర్టిఫికెట్ ఇవ్వడం లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం లో రావాల్సిన 3500 కోట్లు విడుదల కూడా చేయలేరు. ప్రభుత్వ నికి చిత్తశుద్ధి ఉంటే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని హెచ్చరించారు.విద్యార్థులు భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం చేయాలని అన్నారు. లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని మంత్రులు, ఎమ్మెల్యే ల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్, అర్బాస్ ఖాన్, ఇంచార్జ్ పెరుమాండ్ల బుల్లెట్, రాహుల్, మనోజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పీసీసీ అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్ష పదవి చేపట్టి విజయవంతంగా సంవత్సరము పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్తా, అజ్మతుల్లా హుస్సేన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సహకార సంఘాల చైర్మెన్ మనాల మోహన్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు నూడ చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో వర్షం కురుస్తున్నందున డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా నేల చిత్తడిగా మారి,నీరు నిలవ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపింపచేసే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. అదేవిధంగా పారిశుధ్య కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రానున్న రెండు మూడు రోజులు జిల్లాలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణ ప్రగతిలో వేగం పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి

వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

ట్రాఫిక్ పోలీసులతో కలిసి వేములవాడ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు మద్యం తాగి వాహనాలు నడపొద్దని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు స్పష్టం చేశారు ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పలు వాహనాలను ఆపి తనిఖీచేశారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన పదిమందిపై చలాన్లు విధించారు ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ప్రజలు సురక్షిత ప్రయాణాన్ని ఆశ్రయించాలని అనవసరంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా వద్దన్నారు. డ్రంక్అండ్ డ్రైవ్ లో పట్టుబడితే అనవసరంగా కోర్టులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని, వాహనాలుకూడా సీజ్ అవుతాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో శిక్ష జరిమానా కూడా విధించాల్సివస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు పట్టణంలో విరివిగా ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మరుపాక 4వ వార్డ్ లో మంచినీటి సమస్యను పరిష్కరించండి

కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మారుపాక యువకుడు అఖిల్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ మండలం మారుపాక నాలుగో వార్డ్ లో మంచి నీటి వాటర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ 500 మీటర్లు లో ఉంటుంది అయిన కూడా మాకు త్రాగునీరు లేదు సాహాయం చేయండి గత సంవత్సరం నుండి మంచి నీరు పైపు లైన్ మా ఇంటి వరకు లేనందుకు తాగునీటి సమస్యతో బాద పడుతున్నాము గత సంవత్సరం కిడా గ్రామపంచాయితీ సెక్రటరీని మరియు ఏఈ ని కలిస్తే కొన్ని రోజులు వాటర్ ట్యాంకర్తో నీటిని సప్లయ్ చేశారు. గత 8 నెలల నుంచి అది కూడా లేదు తేది 16 డిసెంబర్ 24 రోజున ప్రభువా నేను కంప్లైంట్ ఇచ్చాను కానీ ఎవరు కూడా సమస్యను పరిష్కరి లేయ. దయచేసి ఇప్పటికైనా మా సమస్యను పరిష్కరించాలని కొరుతున్నాము సెక్రటరీ మీ ఇంటి వరకు నల్ల కనెక్షన్ ఇవ్వడం కుదరదు అని చెప్పారు అని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు ఇప్పటికైనా మాకు మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా

**మార్కాపురం సెప్టెంబర్ 15 నీలగిరి వార్త: ప్రతినిధి**

మార్కాపురం వాసవి విజన్ క్లబ్, మార్కాపురం వారు ప్రపంచ నిర్మాణానికి దోహదపడుతున్న ఇంజనీర్స్ డే మరియు ప్రపంచం గర్వించదగ్గ భారతరత్న అవార్డును అందుకున్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భముగా వారికి ఘనమైన జోహార్లు అర్పించి, మార్కాపురం, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా పనిచేస్తూ ఎన్నో ఉత్తమ అవార్డులను కైవసం చేసుకున్న సాధు వెంకటేశ్వర్లు ని మరెన్నో ఉన్నత.శిఖరాలను.అధిరోహించాలని కోరుకుంటూ శాలువాతో సత్కరించి మిఠాయిలు ఇవ్వడము జరిగినది,ఈ కార్యక్రమములో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శి మరియు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, నారాయణ లావణ్య.మరియు ఇంజనీర్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,





## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

\- టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాల్య వివాహాల రహిత ప్రపంచాన్ని రూపుదిద్దుదాం బాల్య వివాహాలు నిర్వహించమని ప్రతిజ్ఞ చేసిన పాస్టర్లు విడుదల చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని టీపీసీసీ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సుంకరి గిరిజతో బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా.. 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేపట్టడం హర్షణీయం అన్నారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని, నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లు, పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,తాజా మాజీ పట్టణ కౌన్సిలర్లు,యూత్ సభ్యులు సంస్థ ప్రతినిధులు జ్యోతి, మమత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.





## కామారెడ్డిలో ఘనంగా పిసిసి ఏడాది పూర్తయిన వేడుకల్లో కేక్ కట్ చేసారు

\- టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





కామారెడ్డి పట్టణంలోని పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఒక ఏడాది పూర్తయిన సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ లో తాజా మాజీ కౌన్సిలర్లతో కేక్ కట్ చేస్తున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ. పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ నమ్మిన సిద్ధాంతాన్ని గౌరవిస్తారు. నచ్చిన దారిలో వెళ్లడం ఆయన ప్రత్యేకత. సౌమ్యమైన మనస్తత్వం సన్నిహితంగా మెలగడం సమస్య ఏదైనా సామరస్యంగా పరిష్కరించడం. అందరిలో ఒక్కడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళుతున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. కామారెడ్డి పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, పిడుగు మమతా సాయిబాబా, టైంబ సుల్తానా సలీం, శంకర్రావు, తాటి లావణ్య ప్రసాద్, మామిళ్ళ రమేష్, రంగ రమేష్,కాంగ్రెస్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గోవాడలో ఈ నెల 20న రాష్ట్ర స్తాయి డ్యాన్స్ పోటీలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండలంలోని గోవాడ గ్రామంలోని గౌరీశ్వరాలయంలో వేంచేసిన మహాగణపతి అనుపు మహెూత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 20న రాష్ట్ర స్తాయి డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉత్సవ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. జిల్లా లో అత్యంత ప్రజాదరణ పొందిన గోవాడ గౌరీశ్వరాలయంలో వేంచేసిన మహాగణపతి నిమజ్జనం అత్యంత వేడుకగా చేయడం ఇక్కడి సాంప్రదాయం. డాన్స్ బేబీ డాన్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 50 వేల రూపాయలు ప్రథమ బహుమతిగా ప్రకటించారు.

## అధికారులు,ప్రజా ప్రతినిధుల చొరవతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం. ఎంపీపీ బాకా.ఈశ్వరి

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

గ్రామ పంచాయతీల అభివృద్ధి బాటలో సాగాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్యాయంగా పనిచేస్తేనే సాధ్యపడుతుందని స్థానిక ఎంపీపీ బాక.ఈశ్వరి చెప్పారు. స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో, పిఓపిఆర్డి మూర్తి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ బాక.ఈశ్వరి మాట్లాడుతూ గతంలో అనేక గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కార మార్గానికి నోచుకోలేదని ఆమె చెప్పారు. అధికారులు ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె చెప్పారు. అదేవిధంగా మండల జడ్పిటిసి సభ్యురాలు చకారి జానకమ్మ మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో విద్యా వ్యవస్థ పై ఆమె ప్రశ్నించారు. మండలంలోని విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి మండల విద్యాశాఖ అధికారుల వరకు విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి పై ప్రజాప్రతినిధులు దృశ్య సారిస్తూ ఉపాధ్యాయులు చేపట్టే విధుల పట్ల దిశ నిర్దేశం చేయాల్సిన అవసరం ప్రజాప్రతినిధులపై ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి జి. గే న్ను స్పష్టం చేశారు. సర్వసభ్య సమావేశానికి పలు శాఖ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో సభా సభ్యులు అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీలు శెట్టి .ఆనందరావు, పంచాయతీ లలిత, హెచ్ డబ్ల్యు వెంకటరమణ, 18 గ్రామ పంచాయతీల సర్పంచ్లు ఎంపీటీసీలు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంజనీర్స్ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తాళ్లపూడి మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల, పైడిమెట్ట నందు సోమవారం భారత దేశపు ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరరావు చిత్రపటం నికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.
ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ ఇంజనీర్స్ అందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మోక్షంగుండం విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబర్ 15న బెంగుళూరుకు సమీపాన ఉన్న ముద్దెనహళ్లి అనే గ్రామంలో జన్మించారు. వీరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల క్రితం మైసూరుకు వలస వెళ్లారు.విశ్వేశ్వరయ్యకు 12 సంవత్సరాల వయసులోనే తండ్రి మరణించాడు.ఇంజినీరింగ్ చదివిన తర్వాత బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంగినీరుగా చేరాడు. తర్వాత భారత నీటిపారుదల కమీషన్ లో చేరి దక్కను ప్రాంతంలో చక్కని నీటిపారుదల వ్యవస్థను రూపొందించాడు. ఆనకట్టకు ఆటోమేటిక్ వరద గేట్ల వ్యవస్థను రూపొందించాడు.హైదరాబాద్ నగరాన్ని వరదల నుండి రక్షించడానికి ఒక వ్యవస్థను రూపొందించినపుడు ఆయనకు గొప్ప పేరు వచ్చింది. విశాఖపట్నం రేవును సముద్ర కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో ఈయన పాత్ర కూడా ఉంది. కర్ణాటక పితామహుడుగా పేరు గాంచాడు. మన దేశంలో మోక్షగుండం జయంతిని జాతీయ ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకుంటారు అని చెప్పారు.విద్యార్థులు కూడా గొప్ప ఇంజనీర్లుగా రూపొంది దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సహోపాధ్యాయుడు ధర్మాన రాము, ఆయా చిట్టెమ్మ, మ. భో. కార్మికురాలు రామలక్ష్మి పాల్గొన్నారు




# స్మార్ట్ రేషన్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు వున్నాయని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. చోడవరం మేజర్ పంచాయతీ పరిధి లోని రేవళ్లు ఎడ్ల వీధి తదితర ప్రాంతాలలో సోమవారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత రేషన్ కార్డు స్థానంలో క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా రేషన్ సరుకులు పంపిణీ, ఇతర అవసరాలకు సంబంధించి భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఏటీఎం కార్డు మాదిరిగా ఉండే స్మార్ట్ రేషన్ కార్డు రేషన్ వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. స్త్రీ శక్తి పథకంలో మహిళలు బస్సులలో ప్రయాణించేటప్పుడు స్మార్ట్ రేషన్ కార్డును గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగించవచ్చునని తెలిపారు. రేషన్ తీసుకునే సమయంలో అవకతవకలకు ఆస్కారం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏ. రామారావు, డిటి, చోడవరం పిఎసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, స్వయంభు గౌరీశ్వరాలయం చైర్మన్ గూనూరు సురేష్, దేవరపల్లి వెంకట అప్పారావు సిరిపురపు రమేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు బొడ్డపాటి లక్ష్మణరావు, రేషన్ డీలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.




# బి. సింగవరం లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా వి.మాడుగుల నియోజకవర్గం, చీడికాడ మండలంలోని, బి. సింగవరం గ్రామంలో, గ్రామ సర్పంచ్, శరగడం సన్యాసినాడు ఎంపీటీసీ పైలా ముత్యాల నాయుడు, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను సోమవారం ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ సహాయకులు మోర్తా శ్రీనివాసరావుప్రతి ఒక్క పాడి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, కాలు పుండ్లు తీవ్రమైన జ్వరం, నోటి నుండి తీగవలే చొంగ, కాలుగడ్డల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండ కూడా రాప్పడం,చూడి పశువు ఇసుకపోవడం, మొదలైన వ్యాధుల నుండి బయటపడాలంటే టికాల వల్ల తప్పించుకోవచ్చు అని గాలి కు %శీ%ట్టి నివారణ టికాలువల్లే కలిగా లాభాలు పాడి పశువుల్లో వ్యాధులు నిరోధించి పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చు, మగ పశువుల పని సామర్థ్యం తగ్గకుండా కాపాడవచ్చును, దూడల మరణాలు నివారించే ఆరోగ్య%శీ%గా ఎదటానికి ఉపయోగపడుతుందని ,నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకి తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు శరగడం శివ, దాడి నర్సింగ్ రావు పాడి రైతులు పాల్గొన్నారు



# ఎస్సీ కమిషన్ చైర్మన్ను కలిసిన అల్లూరి జిల్లా ఎస్సీ ప్రతినిధులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా, వి.ఆర్. పురం మండలం, బీసీ కాలనీ, వడ్డిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన ఎస్సీ కులానికి చెందిన పలువురు నాయకులు ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ సోమవారం కొవ్వూరులో ని ఆయన కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సమాజంలో తాము ఎదుర్కొంటున్న వివక్షత, ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పనలో ఎదురవుతున్న ఇబ్బందులు, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వంటి హక్కులు పూర్తిగా అందటం లేదని తాము పొందవలసిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయబడటం లేదని ఈ అంశాలపై తమకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ చింగి విష్ణుమూర్తి, ఎమ్ఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్న బాబు, నాయకులు మోదుగు నాగేశ్వరరావు, సందిపాము ఉషారాణి, ములకలపల్లి సరోజని వినతిపత్రం అందజేసారు.



# లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల సేవలు మరవలేనివని, వారిని గౌరవించడం మన బాధ్యత అని కొవ్వూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు అన్నారు. తొలితరం ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కొవ్వూరులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వూరు విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏడిఏ ఎం కృష్ణ నాయక్, ఏఈ లు డి జగదీశ్వరరావు, సీహెచ్ శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడిఏ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఇంజనీర్స్అందరి కీఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంజనీరింగ్ ప్రతిభలో అసాధన విజయం సాధించిన వారిలో భారతజాతి గరించదగ్గ ముద్దుబిడ్డ మోక్షగుండం విశ్వేశ్వరరావు అని చదువుతోపాటు నైపుణ్యాన్ని కనపరచడమే ఇంజనీరింగ్ అని అన్నారు లైన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ సభ్యులు బి వెంకటేశ్వరరావు, ఎం హుస్సేన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు




# ప్రజా సంస్థల పరిష్కారంలో అలసత్వం వద్దు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మీ కోసం కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కొవ్వూ రు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీల ను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా రాణి సుస్మిత మా ట్లాడుతూ 13 మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలు వచ్చాయని తెలి పారు. వారంలో రెండు రోజులు ఆయా ప్రభుత్వ శాఖలకు సంబం ధించి జి ల్లా అధికారి, డివిజన్ అధి కారులతో సమావేశం నిర్వహించి అర్జీలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, వారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు.ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 – మీకోసం కాల్ సెం టర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క యదార్థ స్థితిగతులు తెలుసుకో వచ్చునని తెలిపారు.
మీకోసం లో వచ్చిన అర్జీలు–కొవ్వూరు మండలం, పసివే దల గ్రామానికి చెందిన గనిరెడ్డి లక్ష్మి, మా పొలంలో పంచాయ తీ సిబ్బంది చెత్తను మా పొలా నికి దగ్గరగా డంపింగ్ చేస్తు న్నారు. దానివల్ల మా పొలానికి నష్టం వాటిల్లుతోందని, చెత్తను డబ్బింగ్ చేయకుండా చూడా లని అర్జీ సమర్పించుకున్నారు.నల్లజర్ల గ్రామానికి చెందిన గోపర్తి నారాయణమూర్తి, నా స్థలాన్ని ఆక్రమించుకుని ప్రహరీ కూడా నిర్మిస్తున్నారని, నిర్మాణం ఆపే విధంగా చూడా లని దరఖాస్తు సమర్పించుకు న్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖ ల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు గా అక్కాతమ్ముడు.!

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

నూతన ఉపాధ్యాయ కొలువుల్లో విజయకేతనం ఎగురవేసిన ఈ అక్కా తమ్ముళ్లు ప్రసంశలు అందుకుంటున్నారు.ఉమ్మడి విశాఖ జిల్లా చోడవరం మండలం జి.జగన్నాథపురానికి చెందిన దొగ్గ స్వామి శేఖర్, హైమావతి లు అక్కా తమ్ముళ్లు.ఈ రోజున వెలువడిన ఉపాధ్యాయ తుది జాబితా లో వీరి పేర్లు ఉన్నాయి.సెకండరీ గ్రేడ్ టీచరు విభాగంలో హైమావతి 82.50, స్వామి శేఖర్ 81.4 శాతం మార్కులను స్కోర్ చేసిన విషయం విదితమే.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లు గా నియమితులయ్యారు. ఇద్దరూ ఒకే సారి ఉపాధ్యాయులుగా పోస్టింగులు వచ్చాయని తెలిసి వీరి తల్లిదండ్రులు తబ్బిబ్బయ్యారు. వీరి తండ్రి దొగ్గ ఈశ్వరరావు గారు ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు (పాడేరు)జిల్లా ముంచంగిపుట్టు మండలం లో బోంద్రుగుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఎంటిఎస్(98 డిఎస్సీ) ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు.





# దేవరపల్లి నల్లరాయి క్వారీ తవ్వకాల ప్రయత్నం...?

## అమాయక గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మైనింగ్ మాఫియా..?!

## కొత్తబు, కురిడిమెట్ట వాసులకు పోలీస్ నోటీసులు...?!

## ఆందోళనలో రెండు గ్రామాల ప్రజలు ...?!

**అల్లూరి జిల్లా నీలగిరి వార్త బ్యూరో**

మైదాన ప్రాంతాలకే పరిమితమైన మైనింగ్ మాఫియా ఇప్పుడు గిరిజన ప్రాంతాల్లో కూడా మాఫియా కన్ను పడి వారి లాభర్జన కోసం కొండల్ని పిండి చేస్తూ పకృతిని సర్వనాశనం చేయడమే కాకుండా కొంతమంది అధికారులు ప్రజా ప్రతినిధులు మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి అమాయకపు గిరిజనులకు మాయ మాటలు చెప్పి వారి వుచ్చులో పడేసి విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోయే పరిస్థితికి తీసుకొని వస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామానికి దగ్గరలో మాత్రమే రెవెన్యూ భూములు ఉండడం మిగిలిన ప్రాంతమంతా అటవీ శాఖ పరిధిలో ఉండటం వలన అమాయక గిరిజనులను మోసం చేసి క్వారీ అనుమతులను తీసుకొని అనుమతులకు మించి గ్రామాలకు దగ్గరలో బ్లాస్టింగ్లు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మితిమీరిన బ్లాస్టింగ్ల వలన ప్రజల పంట పొలాలు,తోటల్లోకి పెద్ద పెద్ద బండ రాళ్లు పడి పంటలు సర్వనాశనం అవ్వడమే కాకుండా బ్లాస్టింగ్ వలన వస్తున్న దుమ్ము ధూళి వల్లనా చుట్టుపక్క ప్రాంతాల పంట పొలాల దిగుబడి తగ్గడంతో పాటు దాని నుండి వచ్చిన దుమ్ము ధూళి ప్రజలు పీల్చి అనేక రకాలైనటువంటి
ఆనారోగ్య సమస్యలు కొనితేచుకొని ఆస్పత్రులు పాలవుతున్న సంఘటనలు అనేకం ఉంది .భారీ బ్లాస్టింగ్ వలన భూమంతా కన్పించి చుట్టుపక్క ప్రాంతాల గృహాలు పగలు రావడమే కాకుండా ఆ శబ్దాలకు ఇళ్లల్లో సామాన్లు మనుషులపై పడి వారికి దెబ్బలు తగిలినా పరిస్థితులు లేకపోలేదు . ఉదాహరణగా చెప్పాలంటే అల్లూరి జిల్లా కేంద్రం పాడేరుకు అతి సమీపంలో ఉన్నటువంటి దేవరపల్లి నల్లరాయి క్వారీలో అనుమతులకు మించి బ్లాస్టింగ్ లు చేయడం వలన కురిడిమెట్ట, కొత్తబు, దేవరపల్లి,నేరోడివలస,పనసపల్లి గ్రామస్తులకు చెందినా పంట పొలాలు, ఆస్తులు ధ్వంసం అవటం. పసి పిల్లలు, గర్భిణీలు ప్రాణాలు గాల్లో కలిసి పోయిన పరిస్థితి గతంలో నెలకొంది. దీంతో దేవరపల్లి నల్లరాయి క్వారీ చుట్టు పక్కల ప్రాంతాలైనా కొత్తాబు, కురిడిమెట్ట గ్రామస్తులు గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడం, క్వారీకి వెళ్ళే రహదారిని రాళ్లు కర్రలతో మూసివేశారు ... అప్పట్లో ఈ సంఘటనతో నల్లరాయి క్వారీ యాజమాన్యాలు సుమారుగా సంవత్సరకాలం నిలుపుదల చేసి ఇప్పుడు ఉన్నట్టుండి ఉలిక్కి పడింది.దీంతో ఏం చేయాలో అర్థం కాకా దేవరపల్లి నల్ల రాయి క్వారీ యజమాన్యం రాష్ట్రస్థాయి ప్రజాప్రతి నిధులతో మంతనాలు జరిపి క్రింద స్థాయి అధికారులకు ఒత్తిడి తీసుకొచ్చి పోలీస్ అధికారులతో కురిడిమెట్ట, కొత్తబు గ్రామ ప్రజలను ఒక్కొక్కరిని పోలీస్ స్టేషన్ కి పిలిచి భయభ్రాంతులకు గురిచేశారు.అయిన తగ్గేది లేదని స్పష్టం చేయడంతో ఇప్పటి వరకు తోక ముడిచి నిలుపుదల చేశారు. మళ్ళీ అదే క్వారీ యాజమాన్యం రెండు గ్రామ ప్రజలకు పాడేరు పోలీస్ స్టేషన్ కి రమ్మని పిలిపిస్తూ






భయాందోళనకు, గురిచేస్తున్నట్లు సమాచారం...? కాగా క్వారీ యజమాన్యం మాత్రం ఎలాగైనా క్వారీ తవ్వకాలు జరుపలని విశ్వప్రయత్నం చేస్తున్నట్లు స్టేషన్లు రమ్మని పిలిపిస్తూ భయాందోళనకు గురి చేస్తున్న సంఘటనే నిదర్శనంగా చెప్పవచ్చు. అంతే కాదు మా దగ్గర అన్ని అనుమతులు ఉన్నాయని ఎవరైనా అడ్డంకి సృష్టిస్తే అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని కూడా బెదిరిస్తున్నట్లు సమాచారం..? దీంతో సమీపం గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం...? క్వారీ తవ్వకాలు జరిపితే మా ప్రాణాలు ప్రాణంగా పెట్టి అయిన అడ్డుకుంటామని, క్వారీ నిలుపుదల చేసేవరకు మా ఉద్యమం ఆగదనీ , క్వారీ తవ్వకాలు జరిపితే క్వారీ వద్దనే ఆందోళన చేస్తామని, రాక పోకలకు వచ్చే వాహనాలు సైతం అడ్డుకుంటామని క్వారీ యాజమాన్యనికి గత కొన్నిరోజులు క్రితం హెచ్చరిస్తుహోల్టిమేటం జారీ చేసినట్లు తెలిసింది.... ?! దీంతో దేవరపల్లి నల్లరాయి క్వారీ యజమాన్యం తవ్వకాలు జరుపుటాకు డైలమాలో పడ్డారో లేక ప్రజా ఉద్యమనీ పక్క దోవ పట్టిస్తూ పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురి చేసైనా క్వారీ తెరవడానికి ఒక అడుగు ముందుకు వేస్తారో వేచి చూడాల్సిందే మరి.